

బుధవారం రోజు సాయంత్రం రాయచోటి కలెక్టర్ ఆఫీస్ నందు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ SERP వారి ఆధ్వర్యంలో గుడ్డు యొక్క పోషక విలువలు పెంపొందించే యంత్రాలను 10 మంది లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ మరియు జెసితో కలిసి పంపిణీ చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 31 జూలై 2025


## గెట్ టు గెదర్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

**రామాపురం, జులై 30, ప్రభాతవార్త**

రామాపురం మండలం బండ పల్లె పరిధిలోని శ్రీ శివ బీఎస్సీ నర్సింగ్ కాలేజీలో బుధవారం పూర్వపు విద్యార్థులు అధ్యాపకులు ఏర్పాటు చేసుకున్న గెట్ టుగెదర్ మరియు ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ మున్నూరు భాస్కర్ మరియు అధ్యాపకులు, పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.



# రాష్ట్రం అభివృద్ధి బాటలో దూసుకెళ్తోంది

400 కోట్ల రూపాయలతో ప్రతి గ్రామానికి వెలుగల్లు నీరు... హంద్రీనీవా కాలవ నుంచి శ్రీనివాసపురానికి 200 కోట్లు నిధులు మంజూరు... స్థానిక ఎన్నికల్లో తెలుగు దేశ ప్రభుత్వం సత్తా చాటుదాం... మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి







**రామాపురం, జులై 30, ప్రభాతవార్త**

ఏడాదికే తెలుగు దేశ ప్రభుత్వం అభివృద్ధి బాటలో దూసుకెళుతుందని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్డు రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు తొలి అడుగు సుపరిపాలన ఇంటింటికి సంక్షేమ పథకాలు కార్యక్రమంలో భాగంగా బుధవారం లక్కిరెడ్డిపల్లి లోని లక్కిరెడ్డిపల్లి రెడ్డి వారి పల్లి చింతకుంటపల్లి నందివాళ్ళపల్లి గ్రామాలలో పర్యటించారు ముందుగా లక్కిరెడ్డిపల్లి లో మార్కెట్ యార్డ్ చైర్మన్గా ఎంపికైన చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ మండల టిడిపి ఇన్చార్జి యనమల మదనమోహన్ క్రైన్ తో గజమాలతో సత్కరించారు అనంతరం మూడు రోడ్ల కూడలి లో రాంప్రసాద్ రెడ్డికి ప్రజలు ఘన స్వాగతం పలికారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదిలోపే ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందజేశామన్నారు గత ప్రభుత్వంలో 1000 రూపాయలు పెన్షన్ పెంచడానికి 5 సంవత్సరాలు పట్టిందని తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వృద్ధులకు వికలాంగులకు వెంటనే 4000 రూపాయలు ఇచ్చిన ఘనత టిడిపి అన్నారు ప్రభుత్వం ప్రజల కోసం 18 గంటలు పనిచేస్తుందని ప్రజా సమస్యలే వారి దీవెనలు గా పనిచేస్తున్నామన్నారు గత వైసిపి ప్రభుత్వం లో ఉద్యోగాలు ఇవ్వలేక వాలంటరీ ఉద్యోగాలు ఇచ్చి ఐదు వేలు వాళ్ళ చేతుల్లో పెట్టి బానిసలుగా పనులు చేయించుకున్నారని ఆయన అన్నారు టిడిపి ప్రభుత్వం ఏర్పడగానే 16450 ఉపాధ్యాయ పోస్టులను వదిలిన ఘనత టిడిపిది అన్నారు. రాష్ట్రం ప్రశాంతంగా ఉందని గత వైసిపి ప్రభుత్వాలు హత్యలు మానభంగాలు, కేసులు అల్లర్లు ఇసుక అక్రమాలు జరిగేవని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని ఆయన అన్నారు చంద్రబాబు నాయుడు గత15 సంవత్సరాలు ముందు దీపం పథకం ప్రవేశపెట్టి మహిళలకు సిలిండర్లు అందించారని ప్రస్తుతం మహిళలకు మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తుందన్నారు అమ్మఒడి కార్యక్రమం గత ప్రభుత్వంలో ఒకరికి మాత్రమే ఇచ్చేవారని తెలుగుదేశం ప్రభుత్వంలో ఇంట్లో ఎంతమందికి ఉంటే అంత మందికి తల్లికి వందనం కార్యక్రమం తల్లుల ఖాతాలో జమ చేసేమన్నారు విద్యార్థులకు సన్నబియ్యం మెనూ, విద్య మెటీరియల్ అందించామన్నారు .

**70 లక్షలతో రెడ్డివారిపల్లి నందివానపల్లి తారు రోడ్డు**

మండలంలోని రెడ్డివారి పల్లి నుంచి నందివాళ్ళ పల్లెకు 70 లక్షలతో తారు రోడ్డు పనులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా రెడ్డివారి పల్లి నందివాళ్లపల్లికి రోడ్డు చాలా దరిద్రంగా ఉండేదని నందివాళ్ళ పల్లెకు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో తీసుకొని వెళ్లేవారు అని ఇక్కడ స్థానిక నాయకులు ఏరోజు కూడా ఈ రోడ్డు గురించి పట్టించుకోని పాపాలపురం అన్నారు రెడ్డివారి పల్లి నుంచి నంది వాళ్ళ పల్లెకు 70 లక్షలతో తారు రోడ్డు పనులు పూర్తి చేస్తామన్నారు

**రూ 400 కోట్లతో ప్రతి గ్రామానికి వెలుగల్లు నీరు**

అసలే మిట్ట ప్రాంతమైన రాయచోటి ప్రాంతానికి తాగలేటి కష్టాలు ఉండేవని ప్రభుత్వ అధికారులకు రాగానే ప్రతి పల్లెలోనూ 20 కోట్ల రూపాయలతో 360 బోర్లు వేసామన్నారు 400 కోట్ల రూపాయలతో వెలుగల్లు ప్రాజెక్టు నుంచి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి తాగునీరు అందిస్తామన్నారు అలాగే హంద్రీనీవా నీరు శ్రీనివాసపురం ప్రాజెక్టుకు అందించడానికి 200 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభిస్తామన్నారు అలాగే ఒక నియోజకవర్గంలో 28 కోట్ల రూపాయలతో 28 రోడ్లు సుందరీ కరణ చేసామన్నారు వైసీపీ నాయకులు 2029లో వైసీపీ ప్రభుత్వ అధికారులకు వస్తుందని ప్రబల్ వాలు పలుకుతున్నారని 2029 కాదు ఇక 14 సంవత్సరాలు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉంటుందని ప్రజలకు ఎంతో సేవ చేస్తామని ఆయన అన్నారు స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీ జడ్పిటిసి మున్సిపల్ సర్పంచ్ ఎన్నికల్లో తెలుగు ప్రభుత్వం సత్తా చాటుకుంటుందని ఆయన భీమా వ్యక్తం చేశారు ప్రజలు తొలి దేశ ప్రభుత్వంలో సుభిక్షంగా సంతోషంగా ఉన్నారన్నారు వేంపల్లి రాయచోటి ప్రధాన రహదారి మంజూరై 10 సంవత్సరాలు అవుతున్న గత వైసిపి ప్రభుత్వంలో కార్లు డబ్బులు డిమాండ్ చేయడంతో రోడ్డు పనులు ఆగిపోయాయని తెలుగుదేశం ప్రభుత్వంలో వేంపల్లి రాయచోటి జాతీయ రహదారి పనులు వేగవంతం చేశావని ఆయన అన్నారు ప్రజలు సురక్షితంగా ఉండేందుకు వారి సమస్యలు పరిష్కారానికి ప్రవేశ ప్రభుత్వం తోడుగా ఉంటుందన్నారు.

**ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం**

ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చేపడతామని ఆరోజు హామీ ఇచ్చామని ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చేపడతావని ఇప్పటికే కొత్త బస్సులు ఏర్పాటు చేశామన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నిటిని కచ్చితంగా నెరవేర్చి మళ్లీ ఎన్నికలకు వెళ్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి ఇన్చార్జి యనమల మదన మోహన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ మాజీ జడ్పీటీసీ రెడ్డయ్య యాదవ్ టిడిపి రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి జయరాం. కుప్పం నియోజకవర్గ ఇన్చార్జి గాజుల ఖాదర్బాషా గాలివీడు వెంకటరామిరెడ్డి సిద్ధ వెంకటరామిరెడ్డి మద్దిరేవుల సింగల్ బిందు అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి ఆస్పత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ కొండూరు వెంకటరామరాజు గది న్నెపాడు శ్రీనివాసులు ముక్తారా అహ్మద్ మసూద్ జెకె రెడ్డి టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## గంజాయి జాడ తెలిస్తే సమాచారమివ్వండి

10 మందిని రిమాండుకు తరలించినట్లు డిఎస్పి వెల్లడి

20కిలోల గంజాయి సీజ్ ... డిఎస్పి కృష్ణమోహన్



**గుర్రంకొండ, జులై 30, ప్రభాతవార్త**

ఇకపై ఏ ప్రాంతంలోనైనా అమ్మకాలు చేస్తున్న వారి జాడ తమకు తెలియజేయాలని అటువంటి వారిపై ఉక్కుపాదం మోపుతామని డిఎస్పి కృష్ణమోహన్ అన్నారు. వేర్వేరు ప్రాంతాలలో 20కిలోల గంజాయి సీజ్ చేసి 10 మందిని వాల్మీకిపురం కోర్టుకు రిమాండుకు పంపినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంధర్భంగా రాయచోటి డిస్పి కృష్ణమోహన్, సిఐ ప్రసాద్‌బాబు, ఎస్ఐ చంద్రశేకర్‌లు మాట్లాడుతూ సిబ్బంది బృందంగా ఏర్పడి జూన్ 29వ తేదీన ఉదయం 9.30 గంటలకు సమాచారమందిన ప్రాంతానికి పోలీసు వాహనాలు చేరుకోగా ఈ వాహనాలను చూసి అక్కడ మగ వ్యక్తులు గుంపులుగా వుండి వారి చేతిలో ప్లాస్టిక్ సంచులు కలిగి వున్నారు. వారు పారిపోవుటకు ప్రయత్నించగా వారిని పట్టుకొని వారి వద్ద నుండీ 4కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొన్నారు. పంచనామా నిమిత్తం గుర్రంకొండ తహశిల్దార్ లక్ష్మీప్రసన్న ఇద్దరు విఆర్వోలను పిలిపించి వారి వద్ద సెల్‌ఫోన్‌తోపాటు వున్న గంజాయిని పంచనామా చేసినట్లు తెలిపారు. వీరిని పట్టుకొనే సమయంలో అక్కడ వున్న గుర్రంకొండకు చెందిన కమల్ అక్కడ నుండీ పారిపోయాడు. ఎ1 ముద్దాయి, పోలీసులైన మీరు నాతో వస్తే ఇంకా కొంత మంది ముద్దాయిలను చూపిస్తానని చెప్పగా పీలేరు టౌన్‌లోని, పీలేరున కలకడ రోడ్డులోని దినకర్ హోటల్ వెనుక వైనున వెళ్ళి మాటువేసి మరో 7 మంది ముద్దాయిలను పట్టుకొని వారి వద్ద నుండీ సుమారు 16 కేజిల గంజాయిని మరియు 7 సెల్‌పోన్‌లను స్వాధీనము చేసుకొన్నామన్నారు. వీరందరూ ముటాలుగా ఏర్పడి ఒరిస్సా నుండీ సుశాంత మహానంద వద్ద గంజాయి తీసుకొని వచ్చి ఇక్కడ అమ్ముతున్నట్లు విచారనలో తెలిసింది. పారిపోయిన కమల్‌ను పటుకోవడానికి త్వరలో ఒక బృందాన్ని ఏర్పాటు చేస్తామని సిఐ ప్రసాద్‌బాబు తెలిపారు. 10 మందిని రిమాండు నిమిత్తం వాల్మీకిపురంనకు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి డిఎస్పీ మహేంద్ర, స్థానిక పోలీసు సిబ్బంది తదితరులు వున్నారు.

## మా భూములు మాకే కేటాయించాలి

**పెట్రోల్ పోసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నం...**

**బద్వేలు ,జూలై 30, ప్రభాత వార్త**



తమకు కేటాయించిన భూములు తమకే చందేలా చూడాలని కోరుతూ బుధవారం బద్వేలు మున్సిపాలిటీ మడకలవారిపల్లె ఎస్సీ కాలనీ ఎదుట రోడ్డుపై దళితులు బైఠాయించారు. మా భూములు మాకు ఇవ్వండి అంటూ నినాదాలు చేశారు. ఇందులో భాగంగా ఓ వ్యక్తి పెట్రోల్ పోసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్యాయ యత్నానికి పాల్పడ్డాడు దీనిని పోలీసులు అడ్డుకోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. భూమికి సంబంధించిన సమస్య హైకోర్టులో ఉండగా రెవెన్యూ అధికారులు తమపై దౌర్జన్యం చేస్తున్నారంటూ పలువురు దళితులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనే ఎస్సీలు సాగు చేసుకుంటున్న భూములను ఎం.ఐ.జి స్మార్ట్ సిటీకి వైసిపి ప్రభుత్వం స్మార్ట్ సిటీకి కేటాయించింది. ఈ నేపథ్యంలో నాడు అడ్డుపడిన టిడిపి నాయకులు లోకేష్ పాదయాత్రలో మీ భూములు మీకే ఇస్తామంటూ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ భూములు తనకే చెందేలా న్యాయం చేయాలని వారు కోరారు.

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు భద్రతా ఏర్పాట్లు పటిష్టం





**కడప కలెక్టరేట్, జూలై 30 : ప్రభాతవార్త**

ఆగస్టు 1న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా.. అన్ని రకాలుగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. ఏఎస్ఎల్ నిర్వహణలో భాగంగా బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి.. జమ్మలమడుగు నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను పరిశీలించారు. ముందుగా కడప విమానాశ్రయంతో పాటు జమ్మలమడుగు మండల పరిధిలోని అంబవరం గ్రామపంచాయతీ సమీపంలో ముఖ్యమంత్రి రాక కోసం ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ ను, అనంతరం గూడెం చెరువు గ్రామాన్ని చేరుకుని, అక్కడే ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభ నిర్వహించే ప్రాంతాల్లో ఏర్పాట్లను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సభాస్థలి ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు, ప్రోటోకాల్ నిబంధనల మేరకు పాటించాల్సిన నియమాలపై అధికారులకు సూచనలు, సలహాలు జారీచేశారు. అనంతరం సాయంత్రం.. ముఖ్యమంత్రి పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించే నానుబాల యల్లప్ప ఫంక్షన్ హాలులో.. భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, ఎస్పీలు పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు అనంతరం ఎఎస్ఎల్ లో భాగంగా.. గండికోట పర్యాటక క్షేత్రాన్ని చేరుకుని.. అక్కడి హెలిప్యాడ్ ను, ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించి... ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాల్లో పాల్గొనే అధికారులంతా బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు పక్కాగా వుండాలని, అలాగే త్రాగు నీటి కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కడప ఎయిర్ పోర్టు నుండి ముఖ్యమంత్రి ప్రయాణించే రోడ్డు మార్గం వెంట ప్రోటోకాల్ మేరకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు, బద్వేలు, కడప ఆర్డిఓలు సాయిశ్రీ, చంద్రమోహన్, జాన్ ఇర్విన్, స్థానిక యువ నాయకులు భూపేష్ రెడ్డి, సీఎం సెక్యూరిటీ అధికారులు, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ శాఖల ఇంజనీర్లు, రెవెన్యూ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## తన్నుకున్న తెలుగు తమ్ముళ్లు..

**సుండుపల్లె, జూలై 30 ప్రభాతవార్త :**

మండలంలో కూటమి నాయకుల ఆగడాలు రోజురోజుకూ తారాస్థాయికి చేరుతున్నాయి. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో టిడిపి నాయకుల భూకబ్జాలు యదేచ్చగా కొనసాగుతున్నాయి. మండల పరిధిలోని జి రెడ్డివారిపల్లె గ్రామపంచాయతీలో భూ ఆక్రమణ పై టిడిపిలోని ఇరువర్గాల నాయకుల మధ్య వివాదం చెల్లరేగింది. ఇందులో భాగంగా బుధవారం ఆక్రమిత స్థలం వద్ద ఇరువు వర్గాలు బాహాబాహీకి దిగాయి. పత్రికలలో ప్రచురించలేని పదజాలాలతో దూషించుకుంటూ ఒకరిపై ఒకరు విరుచుకుపడ్డారు. ఇదంతా చూస్తున్న రెవెన్యూ అధికారులు ప్రేక్షక పాత్ర వహించాల్సి వచ్చింది. ఆక్రమణలపై ఉక్కు పాదం మోపాల్సిన రెవిన్యూ అధికారులు నిమ్మకుండి పోతుండడంతో అధికార పార్టీ నాయకుల ఆగడాలకు అంతేలేకుండా పోయింది. మండలంలో ప్రభుత్వ భూములకు కూటమి నాయకుల వల్ల రక్షణ లేకుండా పోతుంది. ధనార్జనే ధ్యేయంగా ఆక్రమణలకు పాల్పడుతున్నా ఉన్నతాధికారులకు తెలిసినా రాజకీయ ప్రోత్బలం కారణంగా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో ఓటమి నాయకుల వల్ల మండలంలో ప్రశాంత వాతావరణానికి విగాథం కలుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. టిడిపి అధిష్టానం నాయకులతో చర్చించి వర్గ విభేదాలను నియంత్రించి ప్రశాంత వాతావరణం నెలకొనేలా చూడాలని మండలవాసులు కోరుతున్నారు.

**అసలు వివాదం ఏమిటంటే..**

మండల పరిధిలోని జీ రెడ్డి వారి పల్లె గ్రామపంచాయతీ కోనంకి వాండ్లపల్లి సమీపంలో సర్వేనెంబర్ 7314 లో 0.73 సెంట్లు ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన మేడా వర్గీయులు అరుణ్ కుమార్ ఆక్రమించాడని జగన్మోహన్ రాజు వర్గీయులు ఆంజనేయులు నాయుడు పి జి ఆర్ ఎస్ లో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు పై బుధవారం రెవెన్యూ అధికారులు ఆక్రమిత స్థలం వద్దకు పరిశీలనకు వచ్చారు. అయితే అక్కడికి ఫిర్యాదు చేసిన వారు కూడా రావడంతో ఇరువర్గాలు అసభ్య పదజాలంతో దూషించుకుంటూ గొడవపడ్డారు. జగన్మోహన్ రాజు వర్గానికి చెందిన కనికలపాటి ఆంజనేయులు తనను జొన్నల అరుణ్ కుమార్, వెంకటరమణ మరియు ఉగ్గారపు శివకుమార్ అసభ్యకరంగా దూషించి తనను కొట్టారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆంజనేయులు ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ ఆయూబ్ ఖాన్ కేసు నమోదు చేశారు.

## ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం-ఎమ్మెల్యే

**దువ్వూరు, జూలై 30, ప్రభాతవార్త:**




నియోజికవర్గంలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చల్లబసాయి పల్లె వద్ద గల తెలుగగంగ ఎస్సార్-1 రిజర్వాయర్ నుండి నీటని చెన్నముక్కపల్లె కాలువకు విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగువ ప్రాంతాల్లో భారీ వర్శాలు రావడంతో శ్రీశైలం ప్రాజెక్టుకు వరద నీరు అధికంగా వచ్చిందని దీంతో కడప జిల్లాలోని అన్ని ప్రాజెక్టులకు నీరు వస్తున్నాయని అన్నారు. అందులో భాగంగా పోతిరెడ్డిపాడు ద్వారా వెలుగోడు రిజర్వాయర్‌కు నీరు వచ్చిందని వాటిని తెలుగు గంగ ప్రధాన కాలువ ద్వారా నీరు విడుదల చేయడంతో మండలంలోని ఎస్సార్-1కు కృష్ణా జలాలు చేరాయన్నారు. వాటిని చెన్నముక్క పల్లె కాలువకు విడుదల చేయడంతో దువ్వూరు, మైదుకూరు మండల రైతులకు సాగునీటితో పాటు త్రాగునీరు కూడ అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ నీటితో మండలంలోని చింతకుంట చెరువును కూడ నింపుతాం అన్నారు. ప్రస్తుతం తెలుగు గంగ కాలువలో 4500క్యూసెక్కుల నీరు వస్తుందని ఈ నీటిని ఎస్సార్-1 నుండి ఎస్సార్-2కు తరలించి అక్కడి నుండి బ్రహ్మంసాగర్ ప్రాజెక్టుకు తరలిస్తాం అన్నారు. బ్రహ్మంసాగర్ ప్రాజెక్టులో పూర్తి సామర్థ్యంతో నీటిని నింపేందుకు అధికారులు కృషి చేస్తారన్నారు. అలాగే కుందూ నది నుండి తెలుగుగంగ ప్రధాన కాలువలోకి ఎత్తిపోతల పథకం ద్వారా 563కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా వాటికి ఆమోదం తెలిపారన్నారు. ఎత్తిపోతల పథకం పూర్తి అయితే ఎస్సార్-1, బ్రహ్మంసాగర్ ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నీటిని నింపవచ్చు అన్నారు. రైతులు సుభిక్షంగా ఉండేందుకే ఈ ఏడాది కేసీకెనాల్‌కు ముందుగా నీటిని విడుదల చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు గంగ ఈఈ మల్లికార్జున, డీఈ గిరినాథ్, ఏఈలు రమణారెడ్డి, రామ్మోహన్‌లు అలాగే తెలుగుదేశం మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణా రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మెన్ శ్రీనివాసులు రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల అదుపే ఎస్పీ లక్ష్యం..!

అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త
అన్నమయ్య జిల్లాలో నేరాల అదుపే లక్ష్యంగా, శాంతి భద్రతలు పరిరక్షణే ధ్యేయంగా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ప్రత్యేక చర్యలకు ఉపక్రమించారు. గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ఈగల్ టీం ఐజి ఆకే రవికృష్ణ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీ రైళ్ళల్లో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ నిర్ణయించి తగు ఆదేశాలు ఇవ్వడంతో రైల్వే కోడూరు నుండి రాజంపేట మీదుగా వెళ్లే ముంబై సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైల్ బోగీలను ఇటీవల పోలీసులు తనిఖీలు చేశారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు ఎక్కువగా రైళ్ళల్లోనే రవాణా అవుతున్నట్లు వస్తున్న ఆరోపణలతో గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలన, అక్రమరవాణాను అరికట్టే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు చేపట్టారు. డ్రగ్స్ పై సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు గానీ, స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పోలీసు అధికారులు తెలియజేస్తున్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సమాచారం అందించాలని కూడా వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ తనిఖీలలో ఈగల్ టీం పోలీసులు, జిల్లా పోలీసులు , రైల్వే ఆర్పీఎఫ్ , జి ఆర్ పి పోలీసులు పాల్గొంటున్నారు. ప్రజల భద్రత శాంతి భద్రతల పరిరక్షణ కోసం వాహన తనిఖీలు అత్యవసరమని కూడా జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు భావిస్తూ జిల్లా వ్యాప్తంగా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా, పోలీసులు వాహన తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో జిల్లా వ్యాపితంగా పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపడుతున్నారు. ఈ తనిఖీలు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించేలా చూడటంతో పాటు, అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి ఉపయోగపడుతుందని జిల్లా ఎస్పీ భావిస్తున్నారు. వాహన రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ వంటి అన్ని సంబంధిత పత్రాలు సరిగ్గా ఉన్నాయో లేదో తనిఖీ చేసిన పోలీసు అధికారులు. హెల్మెట్ ధరించడం (ద్విచక్ర వాహనదారులకు), సీటు బెల్టు పెట్టుకోవడం (కారులో ప్రయాణించే వారికి), వేగ పరిమితి పాటించడం, సరైన సిగ్నల్స్ వాడటం వంటి ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకుండా సూచనలు చేస్తున్నారు. అక్రమ మద్యం, మాదకద్రవ్యాలు, ఆయుధాలు, లేదా ఇతర చట్టవిరుద్ధ వస్తువుల రవాణాను అరికట్టడం కోసం క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. ప్రజలు పోలీసులకు సహకరించి, తనిఖీల సమయంలో అడిగిన పత్రాలను చూపించి, నిబంధనలను పాటించాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తుంది. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై మోటారు వాహన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరిస్తున్నారు. ప్రజలందరూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించి, ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, సురక్షితమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు నాయుడు విజ్ఞప్తి చేస్తున్నారు. అన్నమయ్య జిల్లాలో ప్రతి శనివారం ప్రజలకు రోడ్డు భద్రత గురించి, కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సూచనలతో అన్నమయ్య జిల్లా పోలీసులు రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, తరచుగా స్పెషల్ డ్రైవ్‌లను నిర్వహిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడం, ట్రాఫిక్ నిబంధనలను పటిష్టంగా అమలు చేయడం, ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ డ్రైవ్‌ల ముఖ్య ఉద్దేశ్యంగా ఎస్పీ పేర్కొంటున్నారు. జిల్లాలో ఇటీవల జరిగిన కొన్ని రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో, పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని కూడా కోరుతున్నారు. మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని, జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులపై వాహనాల వేగాన్ని పర్యవేక్షించాలని, నిర్ణీత వేగ పరిమితిని మించిన వారిపై చలాన్లు విధించాలని కూడా ఎస్పీ ఆదేశాలు ఇవ్వడం కూడా జరిగింది. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసుల ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. కార్లలో ప్రయాణించే డ్రైవర్లు, ముందు సీటులో కూర్చునే వారు సీటు బెల్ట్ ధరించడం తప్పనిసరి. దీనిపై కూడా పోలీసులు తనిఖీలు చేస్తున్నారు. వస్తువులు లేదా ప్రయాణికులను మోసుకెళ్లే వాహనాలు అధిక లోడుతో వెళ్లకుండా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా మామిడి వంటి పంటల రవాణా సమయంలో లారీలు, ఇతర వాహనాల్లో అధిక లోడు, కూలీలను టాప్ మీద ఎక్కించుకోవడం వల్ల ప్రమాదాలకు దారితీస్తుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. మైనర్లు వాహనాలు నడపకుండా నిరోధించడానికి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు ఈ డ్రైవ్‌ల ద్వారా ప్రమాదాలను తగ్గించి, ప్రాణనష్టాన్ని నివారించడమే జిల్లా ఎస్పీ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తుంది. రోడ్డు భద్రత అనేది పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రతి ఒక్కరూ తమను తాము మరియు ఇతరులను కాపాడుకోవచ్చు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ పెట్టుకోవడం, వేగ పరిమితిని పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం వంటి నిబంధనలు కేవలం జరిమానాల కోసం కాదని, ప్రాణాలను కాపాడటం కోసమని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు గుర్తు చేస్తున్నారు. రహదారులపై ప్రయాణించేటప్పుడు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని సూచిస్తున్నారు. రహదారి భద్రతను పెంపొందించడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఏదైనా ప్రమాదకరమైన పరిస్థితిని గమనించినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ కోరుతున్నారు.

## అంగన్వాడి కేంద్రాల తనిఖీ



యర్రగుంట్ల జులై 30 ప్రభాత వార్త
మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలను బుధవారం ఎంపీడీవో వెంకటరమణయ్య తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులు, పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించి, ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహారం ఇవ్వాలంటూ అంగన్వాడి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అనంతరం గ్రామ ప్రజలకు పారిశుద్ధం గురించి వివరించి చెత్తను రోడ్లమీద పార వేయకుండా ప్రభుత్వము ఇచ్చిన డబ్బాలలో చెత్తను నింపి పంచాయతీలో పనిచేయు గ్రీన్ అంబాసిడర్లకు అందజేసి గ్రామపంచాయతీ స్వచ్ఛతకు సహకరించాలని కోరారు.

## జెడ్పిటిసి వైకాపా అభ్యర్థిగా మహేష్ రెడ్డి కుటుంబానికి కేటాయింపు



పులివెందుల,జూలై 30 , ప్రభాత వార్త:
కడప జిల్లాలోని జెడ్పిటిసి ఉపఎన్నికకు సంబంధించి వైకాపా తరపున మహేష్ రెడ్డి కుటుంబానికి అభ్యర్థిగా కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మహేష్ రెడ్డి అకాల మరణం చెందడంతో పులివెందుల జడ్పిటిసి స్థానానికి రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసింది. దీనితో వైకాపా తరపున జడ్పిటిసి అభ్యర్థి ఎంపిక కోసం మండల నాయకులతో కార్యకర్తలతో స్థానిక వైయస్ ఆర్ ఆడిటోరియం నందు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి జెడ్పిటీసి ఎన్నికలలో పార్టీ తరపున అభ్యర్థి కేటాయింపు విషయమై చర్చించారు. ఆత్మీయ సమావేశంలో మండల నాయకులు కార్యకర్తలు అభ్యర్థిగా మహేష్ రెడ్డి కుటుంబానికి అవకాశం ఇవ్వాలని ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించారు. దీనితో పార్టీ అధిష్ఠానం మహేష్ రెడ్డి కుటుంబానికి చెందిన అతని భార్య గాని కుమారునికి గాని పార్టీ తరపున అభ్యర్థిగా బరిలో నిలుపుతున్నట్లు పార్టీ తరపున ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఊరు ఖాళీ చేయమంటున్నారు దేవరా



పీలేరు జూలై 30 ప్రభాతవార్త:
తరతరాలుగా తాము నివాసం ఉంటున్న ఊరును ఖాళీ చేయమంటున్నారు. ఇదెక్కడి న్యాయం దేవరా అంటూ బోడుమల్లువారిపల్లి ఎస్సీ కాలనీవాసులు అధికార్యుల మొరపెట్టుకున్నారు. బుధవారం పీలేరు మండలం, బోడుమల్లువారిపల్లి పంచాయితీ, ఎస్సీ కాలనీలో బుధవారం సివిల్ రైట్స్ డే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు అధికారులతో మాట్లాడుతూ తాము తర తరాలుగా ఎస్సీ కాలనీలో నివాస ఉంటున్నామని, 1994లో ప్రభుత్వం 40 కుటుంబాలకు పక్కా గృహాలు మంజూరు చేసిందని, తాము ఇళ్లు కూడా నిర్మించుకొని నివాసాలు ఉంటున్నామన్నారు. ఇటీవల ఈ గ్రామాన్ని ఖాళీ చేయాలంటూ ఓ కుటుంబం తమకు కోర్టు ద్వారా నోటీసులు జారీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కాకుండా గ్రామంలోని సిసి రోడ్లు బాగా దెబ్బతిన్నాయని, మురుగునీటి కాలువలు పూడిపోయాయని, వీధి దీపాలు కూడా మరమ్మతులు చేయాలని, తమకు ఉపాధి పనులు కల్పించాలని అధికారులను విన్నవించారు. గ్రామస్తుల విన్నపాలమేరకు స్పందించిన పీలేరు తహశీల్దారు శివకుమార్ మాట్లాడుతూ తక్షణమే వీధి దీపాలు మరమ్మతులు చేసి, పూడిపోయిన కాలువలు శుభ్రం చేయిస్తామని అన్నారు. గ్రామంలో కావలసిన మౌలిక వస్తువులకు ప్రతిపాదనలు పంపుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో పాటు గ్రామస్తులు, విద్యార్థి నాయకుడు భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్

పీలేరు జూలై 30 ప్రభాతవార్త:



స్థానిక శ్రీ భువన విద్యాలయంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ప్రారంభించడానికి అనుమతులు లభించాయని పాఠశాల కరస్పాండెంట్ ఉమా రమాదేవి, ప్రిన్సిపాల్ గుణలక్ష్మి తెలిపారు. ఈ మేరకు అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి నుంచి అనుమతి కూడా లభించిందన్నారు. ఈ నేపథ్యంలో కడప, అన్నమయ్య జిల్లాల స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా అధికారి (ఏఎస్ఓసి) లక్ష్మీకర్ బుధవారం పీలేరు శ్రీ భువన విద్యాలయాన్ని సందర్శించారని చెప్పారు. యూనిట్ ఏర్పాటు, సభ్యుల ఎంపిక, శిక్షణా కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన ఆయన, పాఠశాలలో జరుగుతున్న చర్యలపై సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులలో సేవా భావన, సామూహిక చింతన, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేయడంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ పాత్ర అమోఘమని ఆయన తెలియజేశారు. విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయుల సహకారం ప్రశంసనీయమని, తదుపరి దశలో రాష్ట్ర స్థాయిలో ప్రాతినిధ్యం వహించేలా యూనిట్‌ను మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి

వేంపల్లె: జూలై 30 (ప్రభాత వార్త):



వేంపల్లి పట్టణంలోని పాత గండి రోడ్డు నందు గల నారాయణ ఆంగ్ల మాధ్యమ పాఠశాలను అగ్ని మాపక రీజనల్ అధికారి భూపాల్ రెడ్డి బుధవారం సందర్శించారు. నారాయణ విద్యాసంస్థల చైర్మన్ కొట్టె నారాయణ రెడ్డి ఆహ్వానం మేరకు పాఠశాలను సందర్శించినట్లు ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులకు అగ్ని మాపక సమయాల్లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పిస్తూ, అదేవిధంగా ఇంట్లో వంట గ్యాస్ పేలినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని విద్యార్థులకు వివరించారు. తదనంతరం నారాయణ విద్యాసంస్థల చైర్మన్ కొట్టే నారాయణరెడ్డి మాట్లాడుతూ భూపాల్ రెడ్డి పాఠశాలను సందర్శించడం మా విద్యాసంస్థకు గౌరవకరం అని అన్నారు. విద్యార్థుల భద్రతకు సంబంధించి వారి సూచనలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం భూపాల్ రెడ్డి ని చైర్మన్ కొట్టే నారాయణ రెడ్డి శాలువ, పూలదండలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, నారాయణ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు ప్రారంభం



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న దృశ్యం

పీలేరు, జూలై 30 ప్రభాతవార్త:
పట్టణంలోని కోటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల స్కూల్ కమిటీ చైర్ పర్సన్ కాంతమ్మ బుధవారం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధే తమ ప్రథమ కర్తవ్యం అని పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యాసానికి అనువైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఉండే తాము, సౌకర్యాల లోపం లేకుండా పాఠశాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం సిబ్బంది, ప్రధానోపాధ్యాయుల సహకారం అమూల్యమని ప్రశంసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ శంకరయ్య మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం మా పాఠశాల అభివృద్ధికి ఒక కీలక ఘట్టం. గతంలో పాఠశాలకు వెళ్లే దారిలో నేల చిత్తడి మరియు అసౌకర్యం కారణంగా పిల్లలు మట్టి, దుమ్ము తో ఇబ్బందులు పడేవారు. ముఖ్యంగా వర్షాకాలంలో రాకపోకలకు ఆటంకంగా ఉండేదని . ఇప్పుడు సీసీ రోడ్డు వలన విద్యార్థులు మరియు సిబ్బంది సురక్షితంగా, శుభ్రమైన మార్గంలో పాఠశాలకు చేరుకునే అవకాశం లభిస్తోంది. ఈ రోడ్డు నిర్మాణం ఉపాధి హామీ పథకం నిధుల కింద చేపట్టబడింది. మెయిన్ రోడ్డునుండి పాఠశాల లోపలికి సుమారు 41 మీటర్ల మేర సిమెంట్ కాంక్రీట్ రోడ్డు వేయడం జరిగింది. పనులు నాణ్యతగా పూర్తయ్యేలా జిల్లా ఇంజినీరింగ్ విభాగం, స్థానిక అధికారులు, కాంట్రాక్టర్లు ఎంతో సహకరించారని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి పాఠశాల యాజమాన్యం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు నారాయణ రెడ్డి, రేణుకా దేవి, ఉపాధ్యాయులు సుదర్శన, సురేంద్ర రెడ్డి, కాంట్రాక్టర్లు మల్లికార్జున రెడ్డి, నారాయణ రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్పీఐ సమన్వయకర్తగా నారాయణ

కెవిపల్లి జూలై 30 ప్రభాతవార్త :



రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (భీమ్ రావ్ అంబేద్కర్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా తమనం భూషణంని, రాయలసీమ సమన్వయకర్త గా గుర్రం నారాయణ అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా నక్క వెంకట రమణ నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన ఆర్పీఐ (భీమ్ రావ్ అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు మాన్యశ్రీ డాక్టర్ ఉప్పులేటి దేవి ప్రసాద్ (ఐఆర్ఎస్ , ర్టి). ఈ సందర్భంగా నూతనంగా నియమింపబడ్డ ఆర్పీఐ నాయకులు మాట్లాడుతూ ఆర్పీఐ (బి.ఎ) పార్టీ జాతి, వర్గం, మత, లింగ భేదాలు లేకుండా సమానత్వాన్ని పాటించాలి అని అదేవిధంగా అణగారిన, శోషిత, దళిత, బహుజన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించి సామాజిక సమానత్వం కోసం పాటుపడుతుందని తెలిపారు. రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాలలో ప్రాధాన్యం ద్వారా సామాజిక న్యాయం అమలుకు కట్టుబడి శ్రామిక వర్గాలు, అట్టడుగు వర్గాల హక్కుల పరిరక్షణకు సామాజిక న్యాయపోరాటం చేస్తామని వెల్లడించారు. దళితులు, గిరిజనులు, ఇతర వెనుకబడిన వర్గాలకు రాజకీయ శక్తి కల్పించాలన్న అంబేద్కర్ గారి ఆలోచనను ముందుకు తీసుకెళ్లి రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రజల్ని చైతన్య పరుస్తామని వెల్లడించారు. సమాజంలో సంఖ్యాపరంగా ఎక్కువ అయినా పాలనలో తక్కువ ప్రతినిధ్యం ఉన్న వర్గాల హక్కుల కోసం పోరాటం చేస్తామన్నారు. విద్యార్థత ద్వారా సమాజంలో మార్పు సాధ్యమవుతుందన్న అంబేద్కర్ మాటలను గుర్తు చేశారు. అహింస, సమతా, శీలం, జ్ఞానం, కరుణ వంటి బౌద్ధ విలువలను పాటించి భక్తి కంటే జ్ఞానాన్ని ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఆర్పీఐ (బి.ఎ) రాష్ట్ర అధ్యక్షులు మాన్యశ్రీ డాక్టర్ ఉప్పులేటి దేవి ప్రసాద్ నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషిచేస్తామని తెలిపారు.

## దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి..



వేంపల్లె: జూలై 30 (ప్రభాత వార్త):
వేంపల్లె లో ఇటీవల అమ్మాయి అదృశ్యం పైన పోలీస్ స్టేషన్ పైన దాడి చేసిన వారి పైన కేసులు నమోదు చేశారని, కానీ స్టేషన్ ఆవరణంలోకి వచ్చిన ప్రతి ఒక్కరి బైకులు, సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, వాటిని తిరిగి ఇప్పించాలని తెలుగుదేశం పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ బీటెక్ రవి ని కోరినట్లు మైనార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ ఎండి షబ్బీర్, జిల్లా మైనార్టీ కార్యదర్శి పూల బక్షు, యాసిన్ ,అబ్దుల్ రెహమాన్,లాడెన్ , ఫయాజ్ , ఘౌస్ పీర్, ఘౌస్ ,షబ్బీర్ తదితర ముస్లిం పెద్దలు తెలిపారు. సీసీటీవీ వీడియో ఫుటేజీలో దాడి చేసిన వారు ఎవరైతే ఉన్నారో వారివి మాత్రమే స్వాధీనం చేసుకొని, మిగతా వారివి ఎవరి బైకులు వారికి ఇవ్వవలసిందిగా బీటెక్ రవి పోలీసు అధికారులతో మాట్లాడినట్లు వారు తెలిపారు.

## నైతిక విలువలుకు మార్గదర్శి ఎమ్మెల్సీ

వేంపల్లె: జూలై 30 (ప్రభాత వార్త):
రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ గా ప్రజల మన్ననలు పొందిన భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కి ఇటీవల నైతిక విలువలు కమిటి చైర్మెన్ గా నియమితులవడం హర్షణీయమని వేంపల్లెకు చెందిన టీడీపీ నాయకులు జీవి రమణ, డాక్టర్ దేశం వెంకట సుబ్బారెడ్డి, వృషబాచలేశ్వర దేవస్థాన మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రారెడ్డి లు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు పులివెందులలో ఎమ్మెల్సీ స్వగృహం నందు ఎమ్మెల్సీ ని కలిసి శాలువ, పూలదండలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనకు ఆక్సీజన్ మొక్కను డాక్టర్ దేశం వెంకట సుబ్బారెడ్డి బహుమతిగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాంగోపాల్ రెడ్డి ఎమ్మెల్సీ గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ప్రజలతో మమేకమవుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. పాలన పరంగ, సమన్వయం పరంగా మంచి మార్గదర్శకతను అందిస్తున్నారని తెలిపారు. ఆయనకు నైతిక విలువలు కమిటి చైర్మెన్ పదవి లభించడం ఆనంద దాయకమని,ఇది సమాజానికి, నిజమైన సేవ చేసే నాయకునికి లభించిన గుర్తింపు అని కొనియాడారు. వేంపల్లె మండల మాజీ అధ్యక్షులు మల్లంగి భాస్కర్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు ఆర్ వి రమేష్, ఇడుపులపాయ చంద్రాయుడు, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, సింగారెడ్డి జయ శంకర్ రెడ్డి లు కలిసి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ని శాలువ, పూలదండలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె మండల టీడీపీ నాయకులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలి



దువ్వూరు, జూలై 30, ప్రభాతవార్త:
ఉపాధి హామీ పథకంలో పనులకు సంబంధించి రికార్డులను క్షేత్రస్థాయి సిబ్బంది అయిన ఫీల్డ్ అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్లు సక్రమంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సభాభవన్‌లో ఉపాధి హామి సిబ్బంది అలాగే మండలంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌లకు అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టాఫీస్ లలో ఉపాధి హామి శ్రామికులకు సంబంధించి ఖాతాలు ఉన్నాయని వాటిని ఈకేవైసీ ఆధార్ తదితర వాటిని జోడించి పూర్తి చేయాలన్నారు. శ్రామికునికి పనిచేసిన డబ్బులు పడలేదని ఫిర్యాదు రాకూడదన్నారు. అందుకు అనుగుణంగా ఖాతాలు సక్రమంగా ఉంచాలని తెలిపారు. ఉద్యాణవన పంటలకు ఉపాధి హామి ద్వారా ప్రోత్సాహకాలను వాటి రైతులు సాగు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మీ నారాయణ, ఈసి ప్రియాంక దర్శిణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలి



కడప కార్పొరేషన్ జూలై 30 ప్రభాతవార్త:
విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన ఇవ్వని కారణంగా వారి భవిష్యత్ అనిశ్చితిలో పడుతోందని వైసీపీ కడపజిల్లా యువజన అధ్యక్షులు దేవి రెడ్డి ఆదిత్య ప్రభుత్వాన్ని విమర్శించారు. నిధులు విడుదల చేయకపోవడంతో పలు ప్రైవేట్ విద్యాసంస్థలు మూతబడే పరిస్థితి ఏర్పడిందన్నారు. బుధవారం కడప వైసిపి కార్యాలయంలో విలేకరులతో వైకాపా యువజన జిల్లా అధ్యక్షులు ఆదిత్య మాట్లాడుతూ పలు దఫాల్లో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించినా, ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదన్నారు. బాబు పెండింగ్ పెట్టిన రూ.1750 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డి బకాయిలు క్లియర్ చేశారన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రూ.18,450 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన పథకాలకే కేటాయించారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం గడచినా 14 నెలలు గా ఫీజు రియింబుర్సుమ్మెంట్, వసతి దీవెన నిధులు 6 దపాలుగా రూ.6200 కోట్ల బకాయిలు పెండింగ్ లో ఉన్నాయిని తెలిపారు. ప్రభుత్వం మొద్దునిద్ర విడిచి, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి. లేనిపక్షంలో కలెక్టరేట్ ముట్టడి లాంటి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర యువజన సంయుక్త కార్యదర్శి ముదమాల గురుప్రసాద్, జిల్లా యువజన ఉపాధ్యక్షులు రహమ్మతుల్ల ఖాన్ పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వెస్ట్ బెంగాల్ యువకుడికి గాయాలు

మదనపల్లె క్రైమ్, జూలై 30 ప్రభాతవార్త.
విద్యుత్ షాక్ తో బెంగాల్ యువకుడు గాయపడిన సంఘటన బుధవారం నిమ్మనపల్లి మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వెస్ట్ బెంగాల్ చెందిన కొంతమంది మదనపల్లె కు వలస వచ్చి కరెంటు తీగలు లాగే పనిలో చేరారు. సునేరా మెహరాన్(25), మరో యువకుడు కలిసి నిమ్మనపల్లి మండలం రెడ్డివారిపల్లె నుంచి బాలేవాండ్లపల్లె వరకు కరెంటు స్తంభంకు విద్యుత్ తీగలు లాగుతుండగా ఒక్కసారిగా కరెంటు సరఫరా రావడంతో సునేరా మెహరాన్ కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే తోటి పనివాడు అతన్ని 108 లో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చికిత్స అందించి పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రిఫర్ చేశారు. నిమ్మనపల్లె పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రమాదవశాత్తు ఇనుప గేటు మీద పడి చిన్నారి మృతి ...

ముద్దనూరు. జులై 30. ప్రభాతవార్త:



అనుశ్రీ

మండలంలోని నల్లబల్లె గ్రామంలో ఒకటవ తరగతి చదువుతున్న అనుశ్రీ ఇంటి సమీపంలో ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు కాంపౌండ్ గోడకు ఏర్పాటు చేసిన ఇనుప గేటు మీద పడి మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యుల వివరాల మేరకు తొండూరు మండలం, ఊడగండ్ల గ్రామానికి చెందిన గాయత్రీల కూతురు అనుశ్రీ తన అవ్వ గారి ఊరు అయిన నల్లబల్లె కు వచ్చి ఉండి, వారి ఇంటి సమీపంలో ఆడుకుంటు ఉండగా ప్రమాదవశాత్తు కాంపౌండ్ గోడ కు ఉన్న గేటు ఊడిపోయి మీద పడడంతో తలకు బలమైన గాయాలు అపస్మారక స్థితి కి వెళ్లగా, ముద్దనూరు పట్టణంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలకు తరలించగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దాంతో ఆరు సంవత్సరాల చిన్నారి మృతితో కుటుంబ సభ్యులు బంధువులలో రెండు గ్రామలలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## జడ్పిటిసి స్థానానికి నామినేషన్ దాఖలు

పులివెందుల,జూలై30, ప్రభాత వార్త:
పులివెందుల జడ్పిటిసి స్థానానికి వైకాపా మరియు కాంగ్రెస్ పార్టీ నుంచి అభ్యర్థులు బుధవారం జడ్పీటీసీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. పులివెందుల మండల పరిధిలోని ఆర్ తుమ్మలపల్లె గ్రామానికి చెందిన తుమ్మల మహేశ్వర్ రెడ్డి దైవ కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంలో మృతి చెందడంతో ఆస్థానానికి రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేశారు. దీనితో బుధవారం నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. జిల్లా పరిషత్ కార్యాలయం నందు బుధవారం వైకాపా తరపున మహేష్ రెడ్డి కుటుంబానికి చెందిన ఆయన కుమారుడు తుమ్మల హేమంత్ రెడ్డి , మరియు అతని సతీమణి తుమ్మల ఉమాదేవి లు వైకాపా తరపున నామినేషన్ దాఖలు చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ తరపున తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. జడ్పిటిసి స్థానానికి టిడిపి తరపున బరిలో నిలబెడుతున్నారో లేదో తెలియాల్సి ఉంది. బుధవారం మాత్రం రెండు పార్టీల తరపున నామినేషన్ దాఖలు అయ్యాయి.

## జమ్మలమడుగులో నానుబాల యల్లప్ప ఫంక్షన్ హాలులో





## అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన డ్రైవర్లకు దరఖాస్తులు ఆహ్వానం

జమ్మలమడుగు, జులై 30, ప్రభాతవార్త:
జమ్మలమడుగు ఆర్టీసీ డిపోలో అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన ఆన్ కాల్ డ్రైవర్లుగా పని చేసేందుకు ని రుద్యోగ డ్రైవర్లు దరఖాస్తు చేసుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్ పీవీ ప్రవీణ్ ఒక ప్రకటనలో కోరారు. వచ్చే ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం అమలవుతున్న సందర్భంగా ఈ నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. అభ్యర్థులు హెవీ డ్రైవింగ్ లైసెన్సుతో పాటు 18 నెలల అనుభవం కలిగి ఉండాలన్నారు. ఆధార్ కార్డు, ఆర్టీవో క్లియరెన్స్ సర్టిఫికెట్ ఉండాలన్నారు. ఎంపికైన వారికి శిక్షణతో పాటు మెడికల్ పూర్తి చేయించి ఫిట్ అయిన వెంటనే విధుల్లోకి తీసుకుంటారని ఆసక్తి ఉన్న వారు దరఖాస్తులను డిపో మేనేజరు కార్యాలయంలో స్వయంగా అందజేయాలని కోరారు.


## పాస్‌పోర్టు పోయినది

పాసుపోర్ట్ నెం. J4236507 బిట్ని పటాన్ నాయబ్ రసూల్ ఖాన్ తండ్రి బిట్ని పటాన్ రహమతుల్లా ఖాన్, R/O ఫేజ్ 1, 2వ ఫ్లోర్, ఫ్లాట్ నెం.206, గ్రీన్ వ్యాలీ అపార్ట్ మెంట్, ప్రొద్దుటూరు మండలం, YSR కడప జిల్లా, A.P. అను పేరు మీద గల పాసుపోర్ట్ పోయినది. దొరికినచో క్రింద నెంబర్ కు తెలుపగలరు. Cell : 9182737739

## వైద్యశాల స్థల హద్దుల ఏర్పాటుపై సర్వే

సిద్ధవటం జూలై 30 ప్రభాతవార్త



ప్రైమరీ హెల్త్ సెంటర్ స్థలం భూ అన్యాకాంతంపై సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మాధవరం ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి శివకుమార్ మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబుకు ఫిర్యాదు చేసిన విషయం విధితమే మండలంలోని మాధవరం1 గ్రామంలోని ప్రభుత్వ వైద్యశాల స్థలం శాఖరాజు పల్లి రెవిన్యూ, సర్వే నెంబర్లు 425/1,425/2 నందు ప్రభుత్వ వైద్యశాల స్థలం నిర్ధారణ కొరకై మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు ఆదేశాలతో హద్దుల ఏర్పాటు కొరకై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సర్వేయర్ సోమశేఖర్ బుధవారం మాట్లాడుతూ మాధవరం ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి శివ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థల సేకరణ కోసం సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ ఆసుపత్రి సంబంధించిన స్థలంలో కొన్ని కట్టడాలు ఉన్నాయని నిర్ధారణ చేసి మూడు రోజుల్లో నివేదిక మా పై అధికారులకు ఇస్తామన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్ ప్రైమరీ హెల్త్ సెంటర్ అభివృద్ధి సలహా మండలి చైర్మన్ సామ శ్రీనివాసులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పొదుపు సంఘాల బలపడే విధంగా వివోలు కృషి చేయాలి

రామాపురం, జూలై 30, ప్రభాతవార్త

గ్రామాలలో మహిళా పొదుపు సంఘాలు బాగా బలపడాలంటే గ్రామ సమైక్యలు కృషి చేయాలని వెలుగు ఏపీఎం దేవయాని పేర్కొన్నారు మండలంలోని వెలుగు కార్యాలయంలో బుధవారం గ్రామ సమైక్యలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని పొదుపు సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించే విధంగా ను సభ్యులు అవసరమైన రుణాలు ఇప్పించడానికి గ్రామ సమైక్య బాగా పనిచేయాలన్నారు సంఘాలోని సభ్యులు తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించలే ని ఎడల అలాంటి సభ్యులతో పొదుపు సంఘాల సమావేశంలో మాట్లాడి పొదుపులు రుణాలు పై అవగాహన కలిగించే వారు సక్రమంగా పొదుపులో రుణాలు చెల్లించే విధంగా కృషి చేయాలి అన్నారు శ్రీనిధి రుణాలు బ్యాంకు రుణాలు వ్యక్తిగత రుణాలు ఇలాంటివి స్వయంసహాయ సంఘాలకు అందిస్తున్నారని సభ్యులు వీటిని సక్రమంగా చెల్లించే విధంగా అవగాహన కలిగించాలన్నారు వివో ఏ లు వారి కేటాయించిన పొదుపు సంఘాలు పనితీరు తమ మొబైల్ పొందు పరచాలని సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించి ఉత్తమ పొదుపు సంఘాలుగా తీపి దిద్దే బాధ్యత వివోపేదే అన్నారు ఈ సమావేశంలో సీసీలు నాగరాజు నరసింహులు రెడ్డి బాబు గంగాధర్ రాజు వివో ఏలు గ్రామ సమైక్యసభ్యులు పాల్గొన్నారు.

## మహాసభలను జయప్రదం చేయండి

యర్రగుంట్ల జులై 30 ప్రభాతవార్త




ఆగస్టు 30, 31 వ తేదీలలో కడపలో జరుగుతున్న ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) మూడవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా మాజీ జిల్లా నాయకులు సిపిఐ నియోజకవర్గ నిర్మాణ బాధ్యులు ఎంవి సుబ్బారెడ్డి , ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మరియుఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు గుంటి వేణుగోపాల్, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు యు మరియమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు టి. అనసూయ, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బాల గంగమ్మ,సరళ ఆశాలకు పిలుపునిచ్చారు. బుదవారం ఏఐటియుసి పట్టణ కార్యాలయంలో ఆశా యూనియన్ ఎర్రగుంట్ల శాఖ సమితి ఆధ్వర్యంలో గోడపత్రాలను ఆవిష్కరించి అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా ఆశా కార్యకర్తల సమస్యల పైన అలుపెరుగని పోరాటం చేస్తున్న ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు కడపలో నిర్వహించడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ నిర్ణయించబోవు మహాసభలను జిల్లాలోని ఆశా కార్యకర్తలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ యూనియన్ నాయకులు మీనాక్షి, శ్యామల, భూలక్ష్మి, నజ్మా,సరోజ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలిఅడుగు



యర్రగుంట జూలై 30 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్, 272బూతులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం తల్లి వందనం గురించి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ గురించి దీపం పథకం గురించి యువతకు ఉద్యోగాల గురించి మహిళలకు ఉచిత బస్సు గురించి రైతు సంక్షేమం గురించి అన్న క్యాంటీన్ గురించి వివరంగా తెలియచేశారు. ఈ కార్యక్రమం చేసిన వారు ఎర్రగుంట్ల టౌన్ టిడిపి ప్రెసిడెంట్ సన్నపురెడ్డి సంజీవరెడ్డి ఒంటి కొమ్ము చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## మహాసభను జయప్రదం చేయండి : సిపిఐ

పెనగలూరు జూలై 30 ప్రభాతవార్త



మదనపల్లిలో జరిగే అన్నమయ్య జిల్లా రెండో మహాసభలను అతి భారీ సంఖ్యలో జనాభా తరలివచ్చి జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ విజ్ఞప్తి అన్నమయ్య జిల్లా రెండో మహాసభను మదనపల్లిలో జరిగే మహాసభను అధిక సంఖ్యలో జనాభాతో ర్యాలీ నృత్యాలతో జయప్రదం చేయాలని ప్రజలను విజ్ఞప్తి చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పెనగలూరు మండల కార్యదర్శి గానుగ పంట ఆది నారాయణ పోస్టర్లు విడుదల చేయడం జరిగినది ఇందులో పాల్గొన్నవారు సహాయ కార్యదర్శి ఈరి లక్ష్మీనారాయణ. చంద్ర. యాపటి వారి పల్లి గ్రామస్తులు పాల్గొనడం జరిగినది.

## సొంత నిధులతో రోడ్డు

పెనగలూరు జూలై 30 ప్రభాతవార్త

పెనగలూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి గవర్నమెంట్ హాస్పిటల్ వెనుక ఉన్నటువంటి కాలనీ లో పోవుటకు దారి చాలా ఇబ్బందికరంగా ఉండేది వర్షాకాలం వర్షం కురిస్తే ఆ దారిన పోవుటకు ప్రజలు చాలా ఇబ్బంది పడేవారు ఎన్నో సంవత్సరాలు నుండి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు వారు తమ ఆవేదనను గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వం నుండి నిధులు వస్తే రోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చారు కానీ ప్రభుత్వము నుండి ఎటువంటి నిధులు రాకపోవడంతో వారి బాధ చూడలేక స్వయంగా తన సొంత నిధుల నుండి గ్రామ సర్పంచ్ మరియు వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అయినటువంటి దేపూరు చిన్న వెంగల్ రెడ్డి చర్య తీసుకుని వారి బాధను చూడలేక తన సొంత నిధులతో ఈరోజు రోడ్డు వేసే కార్యక్రమానికి ముందుకు వచ్చారు ఈ రోడ్డు వేస్తున్నందుకుగాను ఆ కాలనీవాసులు తమ బాధను ఆవేదనను అర్థం చేసుకొని రోడ్డు వేయిస్తున్నందుకు దేపూరు చిన్న వెంగల్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొడతాం..

పులివెందుల,జూలై 30, ప్రభాత వార్త



విద్యుత్ చార్జీలు పెంచినా, స్మార్ట్ మీటర్లు బిగించినా ప్రజా ఉద్యమం తప్పదని స్మార్ట్ మీటర్లను ఎక్కడికక్కడ పగలగొడతామని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. బుధవారం అంకాలమ్మ గూడూరులోని స్థానిక కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విద్యుత్ సంస్కరణ నేనే తెచ్చానని సంకల గుద్దుకోవడం కాదు ఆ సంస్కరణలు ప్రజల పైన పెను బారాలుగా మారుతున్నాయన్నారు. గతంలో విద్యుత్ సంస్కరణలు విద్యుత్ చార్జీలు పెంచడంతో ప్రజా తిరుగు బాటుతో ప్రభుత్వం కూలిపోయిందని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆదానితో చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు , విద్యుత్ ఒప్పందాలు అన్ని రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే అలాగే కొనసాగించడం ఏమిటని వారు ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని విద్యుత్ సంస్థలలో ఆదాని ఒప్పందాలు రద్దు చేయాలని ఆగస్టు 5న జిల్లా వ్యాప్తంగా నిరసనలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని ఈ కార్యక్రమాలలో ప్రజలు రైతులు భాగస్వామ్యం కావాలని వారు కోరారు ఈ సమావేశంలో సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకటరాములు, సహాయ కార్యదర్శి కొత్త కాల్వ బ్రహ్మం జిల్లా సమితి సభ్యులు బుర్రి ఈశ్వరయ్య, మండల నాయకులు అమీర్, అనిల్, వినయ్, సురేష్, అంకన్న పాల్గొన్నారు.

## పింఛన్ల కోసం వితంతువుల నిరీక్షణ

పీలేరు జూలై 30 ప్రభాత వార్త ;



నియోజకవర్గంలోని కలికిరిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ కొత్తగా వితంతు పింఛన్లు మంజూరై 3 నెలలు పూర్తి కావస్తున్న వాటి పంపిణీ కోసం ఎదురుచూస్తూ, నిరీక్షిస్తున్నారు అని ఉమ్మడి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లారి తిమ్మారెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్నా ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పింఛను దారుడు చనిపోతే, వితంతు భార్యకు ఆ మరుసటి నెల నుంచి పింఛను మంజూరయ్యేదని ఆయన గుర్తు చేశారు. కొత్త వితంతు పింఛను లబ్ధి దారులను దగా చేస్తున్న ఈ కూటమి ప్రభుత్వానికి సరియైన సమయంలో తగిన విధంగా బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా ఏ ఆధారము లేని అర్హులైన వితంతువులు పడుతున్న బాధలను చూసి, లబ్ధిదారులకు ఆగస్టు 1వ తేదీన పింఛన్లు ప్రభుత్వం పంపిణీ చేయాలని ఆయన హితవు పలికారు. లేదంటే లబ్ధిదారులతో కలిసి ఆందోళన కార్యక్రమంలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## నాగిని కుటుంబానికి అండగా ఉంటాం

పులివెందుల,జూలై 30,ప్రభాత వార్త:



పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యకర్త మరియు రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి మరియు హచ్ కమిటీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా తమ్ముడు షేక్ నాగిన్ భాష మరణించడంతో బుధవారం పట్టణంలోనీ నాగిని ఇంటికి పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మా రెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి (బీటెక్ రవి )వెళ్ళి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అధైర్య పడద్దని ధైర్యంగా ఉండాలని పార్టీ గాని మేము గాని ఎప్పుడూ అండగా ఉంటామని ఏ అవసరం వచ్చిన మా దృష్టికి తీసుకు రావాలని అన్ని విధాలుగా ఆదుకుంటాం అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో టిఎన్టియుసి నల్లగారి భాస్కర్ రెడ్డి ,పట్టణ ప్రధాన కార్యదర్శి ఖాసీం వల్లి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భాస్కర్ నామినేషన్

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)




కాంగ్రెస్ పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూల భాస్కర్ కడప ఉమ్మడి జిల్లాలోని ఒంటిమిట్ట జడ్పిటిసి సభ్యుడుగా బుధవారం నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మండల అధ్యక్షుడు మహదేవయ్య, ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు గురవయ్య, సేవాదల్ అధ్యక్షురాలు విజయ జ్యోతి, ఇతర కాంగ్రెస్ నేతలు పాల్గొనడం జరిగింది.

## జడ్పిటిసి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నామినేషన్ దాఖలు

పులివెందుల , జూలై 30, ప్రభాత వార్త:




కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం పులివెందుల జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బుధవారం కడపలోని జిల్లా పరిషత్ ఆఫీసు నందు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి ఆదేశానుసారం కడప జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఎస్ డి విజయ జ్యోతి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి సూచనల మేరకు పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల కరతాల ధ్వనుల మధ్య హట్టహాసంగా తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమం లో జమ్మలమడుగు ఇంచార్జి సింగం శివమోహన్ రెడ్డి, లింగాల మండలాధ్యక్షులు శంకర్ రెడ్డి, ఓబులేష్ యాదవ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డికి తోలుబొమ్మ బహుకరణ

పులివెందుల,జూలై 30, ప్రభాత వార్త:



పులివెందుల పట్టణంలోని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి తోలుబొమ్మ కళాకారుడు నిమ్మలకుంట తోలుబొమ్మను బహుకరించారు. బుధవారం ఎమ్మెల్సీ స్వగృహం నందు ధర్మవరం మండలం నిమ్మల కుంట గ్రామానికి చెందిన తోలుబొమ్మ కళాకారుడు కుల్లాయప్ప నిమ్మల కుంట తోలుబొమ్మను అందించారు. శ్రీ సత్య సాయి జిల్లా, ధర్మవరం మండలం, నిమ్మలకుంట గ్రామంలోని తోలుబొమ్మ కళాకారులైన దలవాయి కులాయప్ప, దలవాయి శివమ్మలకు హస్తకళల విభాగంలో ఇటీవలనే జాతీయ అవార్డుల లభించింది.దీనితో వారు ఎమ్మెల్సీని మర్యాద పూర్వకంగా కలిశారు. తోలుబొమ్మ కళాకారులకు జాతీయస్థాయిలో అవార్డులు లభించడం పట్ల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి వారిని అభినందించారు. ఇలాంటి వాలి స్ఫూర్తితో యువత ప్రాచీన కళలను కాపాడుకునే చొరవ తీసుకోవాలని శాసనమండలి సభ్యులు ఆకాంక్షించారు. దలవాయి శివమ్మకు ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డు ఎంపికకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి టీడీపీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి సిఫారసు చేస్తానని తెలిపారు.

## 3న మహమ్మద్ రఫీ లతామంగేష్కర్ ల సంస్మరణ

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

భారత జాతీయ అమరగాయకులు, పద్మ అవార్డు గ్రహీతలు మహమ్మద్ రఫీ, లతామాంగేష్కర్ల సంస్కరణ నివాళి కార్యక్రమాన్ని పట్టణంలోని ఆర్ ఎస్ రోడ్డులోని సిద్దార్థనగర్ లో ఆగస్టు 3వ తేదీ ఆదివారం సాయింత్రం బహిరంగ వేదికపై నిర్వహిస్తున్నట్లు కళాంజలి సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్ కళాంజలి తెలిపారు. రఫీ, లత మంగేష్కర్ పాటలు పాడవచ్చునని ఔత్సహికులు తమ పేర్లను 9490884300 9490443000 కు ఫోన్ ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు.

## శక్తియాప్‌తో మహిళలకు రక్షణ

మదనపల్లి క్రైమ్, జూలై 30 ప్రభాతవార్త.




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన శక్తి యాప్ తో మహిళలు, బాలికలకు సంపూర్ణ రక్షణ కలుగుతుందని మదనపల్లి శక్తి టీం ఇన్చార్జి ఎస్ఐ గాయత్రి తెలిపారు. బుధవారం దీక్ష స్కూల్‌లో శక్తి టీం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మంచి విద్యార్థులకు తెలిపారు. మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న వేధింపులు, ర్యాగింగ్ వంటి సమస్యలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయాల్లో యాప్ ద్వారా సమాచారం ఇస్తే క్షణాల్లో పోలీసు అక్కడ చేరుకొని సాయం చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు తమ భద్రత కోసం శక్తి యాప్ను తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. బెట్టింగ్ యాప్‌ల వల్ల జరిగే ఆర్థిక నష్టాలు మరియు ఆన్‌లైన్, సైబర్ నేరగాళ్ల పట్ల మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. సోషల్ మీడియా వినియోగంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోకూడదని సూచించారు. అలాగే, మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, దీని వల్ల జరిగే ప్రమాదాల గురించి తెలియజేశారు. అనంతరం శక్తి యాప్ ద్వారా ఎలా సహాయం పొందవచ్చు ప్రాక్టికల్గా చేసి చూపించారు. కార్యక్రమంలో శక్తి టీం సిబ్బంది, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తల సంక్షేమమే నా ధ్యేయం

తంబళ్లపల్లె జూలై 30 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త సంక్షేమమే నా ప్రథమ కర్తవమని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మండలంలోని టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బేరి శ్రీనివాసులు మామ రామకృష్ణప్ప ఉత్తర క్రియల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయచంద్ర రెడ్డి రామకృష్ణ చిత్రపటానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించి ఆ కుటుంబాన్ని ఓదార్చారు. తెలుగుదేశం కుటుంబ సభ్యుల కష్టనష్టాలను పాలు పంచుకోవడంలో ముందుండే సంస్కారాన్ని మా అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు మాకు నేర్పారని ప్రతి కార్యకర్త తన కుటుంబ సభ్యుడిగా ఎంచుకొని వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి కోట బి ఏం ఆర్, తరుగు శివారెడ్డి, దేరంగుల చంద్ర, ఆనంద్, సోమశేఖర్, జయ రామిరెడ్డి, శివరాం, మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెలుగు సేవాసంస్థకు జాతీయ స్థాయి అవార్డు

మదనపల్లె, జులై 30 ప్రభాతవార్త :




అవార్డు అందుకొంటున్న వెలుగు సెక్రటరీ

పట్టణ సమీపంలోని అమ్మచెరువు మిట్ట నందుగల వెలుగు ప్రత్యేక పాఠశాల(వెలుగుస్వచ్ఛంద సేవాసంస్థ)కు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక సేవా ధార్మిక్ అవార్డు లభించింది. ఈ మేరకు వెలుగుస్కూల్ సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డికి హైదరాబాద్‌కు చెందిన లతా రాజా ఫౌండేషన్ ఈ అవార్డును నాలుగు రోజుల క్రితం వరంగల్‌లోని కాళోజి కళాక్షేత్రం ఆడిటోరియం నందు అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నాలుగు ప్రముఖ స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డు ప్రధానం చేసినట్లు తెలిపారు. ఈ ఏడాదిలో దేశంలోని తమిళనాడులోని చైన్నైలో ఉన్న అక్షయట్రస్టు, మహారాష్ట్రలోని సోలాపూర్‌లో ఉన్న పలవి, తెలంగాణలోని ఇబ్రహీంపట్నం అభయ పౌండేషన్, ఆంధ్రప్రదేశ్‌లోని మదనపల్లెలో ఉన్న వెలుగు స్వచ్ఛంద సేవాసంస్థకు ఈ జాతీయస్థాయి అవార్డులు ప్రధానం చేశారన్నారు. శారీరక, మానసిక దివ్యాంగులకు, వృద్ధులకు గత కొన్నేళ్ళుగా చేస్తున్న ఉచిత సామాజిక సేవా భావాన్ని గుర్తించి లతా రాజా పౌండేషన్ అవార్డును ప్రధానం చేసిందన్నారు. వెలుగుస్కూల్‌కు జాతీయ స్థాయిలో అవార్డు రావడం పట్ల పలువురు వెలుగు సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మిలను పలువురు అభినందించారు.

## సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

మదనపల్లె, జులై 30 ప్రభాతవార్త :




సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

సిపిఐ జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి పి ఎల్.నరసింహులు, కార్యవర్గసభ్యులు క్రిష్ణప్ప, సాంబశివలు కోరారు. బుధవారం ఎస్టీయూ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా, పాలకులుమారిన జిల్లా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. పాలకుల పదవీకాంక్షకు జిల్లా సమగ్రాభివృద్ధిలో బలి అవుతోందన్నారు. నీటి ప్రాజెక్టులు పూర్తి కాలేదని, తెగిపోయిన ప్రాజెక్టులు మరమ్మత్తులకు నోచుకోలేదని, కడప-బెంగుళూరు రైల్వేపనులు ప్రారంభించలేదని, చిప్పిలి సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకుపనులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. మదనపల్లె-నిమ్మనపల్లె, రామసముద్రం రోడ్డులు డబుల్ రోడ్డుకు నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టడంతో విఫలం చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి మురళి, సిపిఐ నాయకులు మాదవరెడ్డి, శేఖర్, తిరుమలప్ప, దేవా, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కేబినేట్స్‌కు బ్యాడ్జిస్ ప్రధానం

### విద్యార్థి దశనుంచే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి

మదనపల్లెక్రైం, జులై 30 ప్రభాతవార్త :

పట్టణంలోని మల్లికార్జున సర్కిల్‌లో ఉన్న శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో క్యాబినెట్‌కి ఎన్నికైన విద్యార్థులకు బుధవారం బ్యాడ్జిస్ ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మదనపల్లె సిఐ సత్యనారాయణ, సంస్థ ఏజీఎం సురేష్, ఆర్ఐ శ్రీధర్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ ఆర్.విజయలక్ష్మి ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వళనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా ఎదిగి ఉన్నతస్థానాలకు చేరినపుడే కన్న తల్లిదండ్రులకు, గురువులకు గౌరవం లభిస్తుందన్నారు. ఉత్తమ నాయకత్వ లక్షణాలను విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని సూచించారు. ఏజీఎం సురేష్ మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వం లక్షణాలను వికసింపచేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. ఆర్ఐ శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు నిజాయితీగా ఉంటూ ఉత్తమ నాయకులుగా ఎదగాలని ఆకాక్షించారు. ప్రిన్సిపాల్ ఆర్.విజయలక్ష్మి మాట్లాడుతూ నాయకుత్వ లక్షణాలు సమర్థవంతంగా కార్యక్రమాలు నిర్వహించాలంటే విద్యార్థి దశనుంచే అలవర్చుకోవాలన్నారు. ప్రతి సీనియర్ విద్యారులు జూనియర్లకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. అనంతరం సిఐ సత్యనారాయణకు శాలువ కప్పి సన్మానించారు. స్కూల్‌లో నూతన కేబినేట్‌కి ఎన్నికైన విద్యార్థులకు బ్యాడ్జెలు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో హైస్కూల్ అకడమిక్ డీన్ నూర్ మహమ్మద్, సి.బ్యాచ్ ఇన్‌చార్జ్ వెంకటేష్, సిసిఎ ఇన్‌చార్జ్ గోపీనాథ్, ఏఓ రమేష్, ప్రైమరీ ఇన్‌చార్జ్ అనూరాధ, పిఈటిలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సిఐ సత్యనారాయణను సన్మానిస్తున్న దృశ్యం

## వివోఐఎస్ డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమం

కురబలకోట జులై 30 ప్రభాతవార్త.

మండలం అంగళ్లకు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ నందు ఎడునెట్ ఫౌండేషన్ మరియు వోడాఫోన్ ఇంటిలిజెంట్ సొల్యూషన్స్ సంస్థలు సంయుక్తంగా విశ్వం ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలను అందుబాటులోకి తీసుకోరావడమే లక్ష్యంగా ఉచిత డిజిటల్ లర్నింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం నందు విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మిషన్ లర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, లైనెక్స్, క్లౌడ్ కంప్యూటింగ్, బ్లాక్ చైన్, పవర్ బిఐ, ఫుల్ స్టాక్ వెబ్ డెవలప్మెంట్, డేటా ఆన్లటిక్స్ కోర్సులు ఉచితంగా డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమం ద్వారా నేర్చుకునే అవకాశం కల్పిస్తున్నారు. విజన్‌కు మార్గం చూపే విద్యా కేంద్రంగా విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ మారనున్నదని ప్రిన్సిపల్ రమణ రెడ్డి, కాలేజ్ మేనేజ్మెంట్ శ్రీ ఎం ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు.

## మైనర్ ఇరిగేషన్ 2వ వాటర్ బాడీస్ సెన్సస్‌పై శిక్షణ

గాలివీడు, జులై 30(ప్రభాతవార్త):



మైనర్ ఇరిగేషన్ మరియు వాటర్ సెన్సస్ శిక్షణా కార్యక్రమంలో భాగంగా చిన్న నీటిపారుదల పథకాలపై 7వ జనాభా లెక్కల కోసం నిర్వహించబడే చిన్న నీటిపారుదల పథకాల గణన, డేటా సేకరణ మరియు నిర్వహణకు సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించడం జరిగిందని తహసీల్దార్ భాగ్యలత పేర్కొన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన శిక్షణా కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ రామమోహన్‌నాయక్, డీటీ నారాయణరావులతో కలిసి రెవెన్యూ శాఖ అధికారులకు సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 7వ మైనర్ ఇరిగేషన్ సెన్సస్‌లో భాగంగా చిన్న నీటిపారుదల పథకాల వివరాలను సేకరించడం, డేటా సేకరణకు సంబంధించిన పద్ధతులు, నమూనాలను వివరించడం జరిగిందన్నారు. సాంకేతిక నైపుణ్యాల పెంపొందించుకోవడం డేటా సేకరణ మరియు నిర్వహణకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను పెంచడం, సమగ్ర నివేదిక తయారీ శిక్షణలో పొందిన సమాచారంతో సమగ్ర నివేదికను తయారు చేయడం, శిక్షణా కార్యక్రమం యొక్క ప్రాముఖ్యత అన్నారు. అలాగే చిన్న నీటిపారుదల పథకాలపై కచ్చితమైన, సమగ్రమైన డేటాను పొందడానికి ఉపయోగపడుతుందన్నారు. సేకరించిన డేటా ద్వారా నీటివనరుల నిర్వహణ, వినియోగంలో మెరుగైన ప్రణాళికలు వేయడానికి అవకాశం ఉంటుంది. ఇది వ్యవసాయరంగంలో నీటిపారుదల అభివృద్ధికి సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓలు, ఏఎస్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## మిట్స్‌లో ఎంబీఏ ఎంసీఏ కోర్సులకు అక్రిడేషన్

కురబలకోట జులై 30 ప్రభాతవార్త



మదనపల్లె సమీపంలోని మిట్స్ (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్) డీమ్డ్ యూనివర్సిటీలో గల బి.టెక్, ఎం.బి.ఏ మరియు ఎం.సి.ఏ కోర్సులకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (యెన్.బి.ఏ) ద్వార 3 సంవత్సరాలపాటు అక్రిడిటేషన్ లభించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఈ అక్రిడిటేషన్ పొందడం అనేది విద్యా నైపుణ్యం, నాణ్యమైన విద్య మరియు ఫలితాల ఆధారిత అభ్యాసానికి మా స్థిరమైన నిబద్ధతకు గుర్తింపు అన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ లోని ఎం.సి.ఏ, ఎం.బి.ఏ ప్రోగ్రాం లకు ఈ అక్రిడిటేషన్ లభించినట్లు, 2028 జూన్ 30 వరకు ఈ అక్రిడిటేషన్ ఉందన్నారు. ఆధునిక పాఠ్యాంశాలు మౌలిక సదుపాయాలు, నిరంతర నాణ్యత మెరుగుదలలో భాగంగా విద్యార్థులు నవీకరించబడిన సిలబస్‌లు, అర్హత కలిగిన అధ్యాపకులు మరియు అధునాతన టెక్నాలజీ తో ప్రయోగశాలల నుండి ప్రయోజనం పొందుతారు అని ఆయన అన్నారు. ఈ అక్రిడిటేషన్ లభించడానికి దోహదపడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పెద్దమండెం జూలై 30 ప్రభాతవార్త



నిరుపేదల సంక్షేమం కోసమే ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలుగుదేశం పార్టీ మండల నాయకులు బీటెక్ సుమన్ అన్నారు. బుధవారం పెద్దమండలంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు కార్యకర్తలతో ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టినకరపత్రాలు పంచుతూ సంక్షేమ పథకాల గురించి వివరించారు. గతంలో ఏప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టడం వాటిని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు రెండున రైతులకు అన్నదాత సుఖీభవ 7వేల రూపాయలను అందిస్తున్నారని అలాగే15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సర్పంచ్ యుగంధర్ రెడ్డి గల్లా నారాయణ లైటింగ్ శ్రీనివాసులు శివరామకృష్ణ ఫరూక్ అబ్దుల్లా అప్పల చలపతి నాయుడు మల్లికార్జున నాగార్జున దివాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## చెంబుకూర్‌ను సందర్శించిన ఎంపీడీవో

రామసముద్రం, జులై 30 ప్రభాతవార్త



మండలంలోని చెంబుకూరు గ్రామపంచాయతీలో బుధవారం ఎంపీడీవో గపూర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుండి గ్రీన్ అంబాసిడర్ల ద్వారా తడి చెత్త పొడి చెత్తను సేకరించారు. అలాగే చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి పంచాయతీ కార్యదర్శి రెడ్డిశేఖర్‌కు తగు సూచనలుఇచ్చారు. అనంతరం చెంబుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడున్న పరిస్థితులను పరిశీలించి, వారికి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గఫూర్, పంచాయతీ కార్యదర్శి రెడ్డి శేఖర్, మెడికల్ ఆఫీసర్ జాహ్నవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పి-4 ఎంపికల్లో వాల్మీకులకు ప్రాధాన్యత ఇవ్వాలి

మదనపల్లె, జులై 30 ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బంగారు కుటుంబాల(పి-4) ఎంపికల్లో నిరుపేద వాల్మీకి కుటుంబాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రీయ వాల్మీకి ధర్మసమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూలకుంట్ల హరిబాబు విన్నవించారు. బుధవారం సబ్‌కలెక్టర్ కార్యాలయ ఏఓ నిర్మలాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దారిద్ర రేఖకు దిగువనున్న పేదలకు ఆర్థిక బరోసా ఇవ్వాలని కూటమి ప్రభుత్వం పి-4 పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. వాల్మీకుల స్థితిగతులు వివరించి న్యాయం చేయాలని కోరారు. సంపన్న ఉన్నత వర్గాల సహాయంతో పి-4కు ఎంపికైన పేదల దశ, దిశ మార్చేయాలన్న ప్రభుత్వ ఆశయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వాల్మీకులను గుర్తించాలని కోరారు. నిరుపేదలైన వాల్మీకులను గుర్తించి బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా ప్రధాన కార్యదర్శి కొత్తఉడుము శంకర్, రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచు గురుమూర్తి, ధర్మ సమాజ నాయకులు తేజ, మోహన్, సురేష్, అనీల్, క్రిష్ణ, రెడ్డి, నరేష్‌లు పాల్గొన్నారు.



ఏఓకు విన్నవిస్తున్న దృశ్యం

## శ్రీ సత్యమ్మతల్లి మహా రాజగోపురం శంకుస్థాపన భూమి పూజ



పూజ చేస్తున్న దృశ్యం

**పీలేరు, జూలై 30 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలో వాల్మీకిపురం మండలం కోటలో స్వయంభుగా వెలసిన శ్రీ సత్యమ్మ తల్లి ఆలయంలో బుధవారం ఉదయం ఆలయ కమిటీ సభ్యులు పులి సత్యనారాయణ రెడ్డి ప్రభాకర్ రెడ్డి చక్రపాణి రమేష్ గుర్రప్ప ఓబుల్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి అమర్నాథ్ రెడ్డి, శేఖర్, హరి చిన్నపరెడ్డిఆధ్వర్యంలో శ్రీ సత్యమ్మ తల్లి సన్నిధానంలో గణపతి పూజ పుణ్యాహవాచనం నవగ్రహారాధన ప్రధాన కలశ ఆరాధన మత్స్య యంత్ర శంఖు అభిషేకం మహామంగళహారతి యంత్రస్థాపన శంకుస్థాపన నవరత్నధాన్య సహిత భూమిపూజ మహాగణపతి శాంతి నవగ్రహదుర్గ సూక్త శాంతి హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గండబోయినపల్లి గ్రామ ప్రజలు భూమిపూజ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని పసుపు కుంకుమ పుష్పాలు కొబ్బరికాయలు కొట్టి రాజగోపుర నిర్మాణం శరవేగంగా పూర్తి కావాలని ప్రతి ఒక్కరు మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. ఈ పూజా కార్యక్రమంలో వాల్మీకిపురం శ్రీనివాసస్వామి, కందూరు సుందరస్వామి ఉత్తన్న స్వామి శ్రీ సత్యమ్మ తల్లి ఆలయం. శాంతి హోమంతో కార్యక్రమాలు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎటువంటి విఘ్నాలు కలక్కుండా సత్యమ్మ తల్లి ఆశీస్సులు ఆశీర్వాదాలతో గ్రామ ప్రజల మంచి మనసుతో కమిటీ సభ్యుల ఐకమత్యంతో మహారాజ గోపుర నిర్మాణం పూర్తి కావాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు, గంగిరెడ్డి సంజీవరెడ్డి శేఖర్ ప్రకృతిక వ్యవసాయ రైతు రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయంగా బిసిలకు సముచిత స్థానం కల్పించాలి

**రాష్ట్ర వాల్మీకి బోయ కార్పోరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు**



**ప్రొద్దుటూరు, జులై 30, ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అధికంగా ఉన్న బీసీలకు రాజకీయ, అధికారిక పదవులలో సముచిత స్థానం కల్పించాలని రాష్ట్ర వాల్మీకి బోయ కార్పోరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు కోరారు. బుధవారం ఆయన పెనుగొండలో బిసి మినిస్టర్, కడప జిల్లా ఇంచార్జ్ మంత్రి సవితమ్మను కలిశారు. అనంతరం మాట్లాడుతూ ప్రొద్దుటూరులో బీసీల జనాభా అత్యధికంగా ఉందని, బీసీల సంక్షేమం అభివృద్ధి కొరకు ఇక్కడ బిసి భవన్ ను ఏర్పాటు చేయాలని చాలా సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నామని, బీసీలకు న్యాయం చేయడం కోసం ఇక్కడ బీసీ భవనం కు ప్రభుత్వం స్థలం కేటాయించి నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే బీసీ జనాభా దమాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లను 50 శాతం పైగా పెంచాలని కోరారు. అంతేకాకుండా ప్రొద్దుటూరులో బీసీలకు రాజకీయంగా ఉన్నత పదవులను కల్పించాలని కోరారు. ఇందుకు మంత్రి సవితమ్మ స్పందిస్తూ ఈ విషయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ప్రజా చైతన్య సమైక్య అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు, పెన్నా నగర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిని మైమరిపిస్తున్న అంగన్వాడీ సెంటర్లు.



**తంబళ్లపల్లె జూలై 30 ప్రభాతవార్త ః**

చిన్నారులకు అంగన్వాడి సెంటర్లలో అందుతున్న సేవలతో వారి ఇండ్లను మైమరిపిస్తున్నట్లు ఎంపీడీవో థామస్ రాజా సిబ్బందిని కొనియాడారు. బుధవారం ఆయన తంబళ్లపల్లె వన్ అంగన్వాడి సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసి చిన్నారులకు ఇస్తున్న పౌష్టికాహారం, విద్యా బోధన, హాజరు శాతం, సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని ప్రతి అంగన్వాడి సెంటర్ ఇదే స్ఫూర్తితో నిర్వహించడానికి సూచనలు చేస్తామన్నారు. ఆయన వెంట అంగన్వాడి కార్యకర్తలు ఉమాదేవి, సరస్వతి సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణిస్తున్న శ్రీవేద విద్యార్థులు

**అభినందనలు పొందుతున్న క్రీడాకారులు**

**మదనపల్లె, జులై 30 ప్రభాతవార్త :**

రూరల్ మండలంలోని పోతబోలు వద్ద ఉన్న శ్రీవేద పాఠశాల విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు. గత ఏడాది జరిగిన అంతర్‌రాష్ట్ర త్రోబాల్ పోటీల్లో శ్రీవేద స్కూల్ జట్టు గెలుపొంది అభినందనలు అందుకొంది. అనంతరం జాతీయ స్థాయి త్రోబాల్ పోటీల్లో విశేష ప్రతిభ కనపరచి అభినందనలు పొందారు. గతంలో శ్రీవేద పాఠశాలలో జరిగిన జిల్లా ఫుట్‌బాల్ జట్టుకు అండర్-17 బాల బాలికలు ఎంపికై రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనపరిచారు. ఖేల్ ఇండియా అస్మిత్ అండర్-17 ఫుట్‌బాల్ బాలికల పోటీల్లో శ్రీవేద పాఠశాల విద్యార్థులు విజేతగా నిలిచి రూ.50వేలు చెక్కును బహుమతిగా అందుకొన్నారు. అదే విధంగా త్రోబాల్ పోటీల్లో ఏపి, తెలంగాణ రీజనల్ త్రోబాల్ పోటీలకు శ్రీవేదపాఠశాల విద్యార్థులు ఎంపికై విశేష ప్రతిభ కనపరచి ద్వితీయ స్థానం కైవసం చేసుకొన్నారు. ఇటీవల జాతీయ స్థాయిలో జరిగే ఫుట్‌బాల్ జట్టు పోటీలకు శ్రీవేద పాఠశాల విద్యార్థి రాజుశ్రీనివాసరెడ్డి ఎంపికయ్యారు. త్వరలో మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ఈ విద్యార్థి పాల్గొండారని ప్రిన్సిపాల్ ఉపేంద్రరెడ్డి, ఫిజికల్‌డైరెక్టర్ మహేంద్రలు తెలిపారు. వివిధ క్రీడల్లో శ్రీవేద విద్యార్థులు రాణిస్తుండడం పట్ల కరస్పాండెంట్ లక్ష్మీనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్, పిఈటిలు అభినందిస్తున్నారు.



అభినందనలు పొందుతున్న విద్యార్థులు పాతచిత్రం

## పేదల సంక్షేమం కోసం సూపర్‌సిక్స్ పథకాలు

**ఎమ్మెల్యే షాజహాన్‌బాషా**



ఇంటింటా కార్యక్రమంలో ఎమ్మెల్యే

**మదనపల్లె, జులై 30 ప్రభాతవార్త :**

పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూపర్‌సిక్స్ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. బుధవారం పట్టణంలోని 9వ వార్డు సుభాస్‌రోడ్డు ప్రాంతంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి కరపత్రాల ద్వారా ప్రజలకు ఇంటింటా అవగాహన కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్ళ వైసిపి పాలనలో ధ్వంసమైన ప్రజాపాలనను ముఖ్యమంత్రి పునరుద్ధరిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం మ్యానిఫెస్టులో ఇచ్చిన ప్రకారం పలు హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆశీస్సులతో నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.80కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం మన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాబునాయుడు, విజయమ్మ, భారతినాయుడు, నవీన్‌చౌదరి, కౌన్సిలర్ నాగార్జునబాబు, టిడిపి నాయకులు రామక్రిష్ణాచారి, జేసిబి వేణు, బెల్లె రెడ్డిప్రసాద్, ఇంతియాజ్, నాదేండ్ల అరుణ్‌తేజ్, బాబ్జి, జేసిబి మధు, షంషీర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

**కెవిపల్లి జూలై 30 ప్రభాతవార్త :**



పీలే నియోజకవర్గంలో ని వాల్మీకిపురం శ్రీ పట్టాభిరామ స్వామివారి పట్టాభిషేక మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం 10 గంటలకు స్నపన తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంలతో విశేషంగా అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా ప్రారంభమైంది. ముందుగా ఆలయ అర్చకులు పుణ్యాహవచనం, సద్యో అంకురార్పణ, రక్షాబంధనం, విశేషారాధన చేశారు. ఆ తరువాత రక్షాబంధన, అగ్నిప్రతిష్ఠ, మధుపర్కం, కన్యాదానం, మహాసంకల్పం, స్వామి, అమ్మవారికి ప్రవరలు, మాంగళ్యపూజ చేపట్టారు. అనంతరం మాంగళ్యధారణ, ఉక్తహోమాలు, పూర్ణాహుతి, నివేదన, అక్షతారోహణం, ముత్యాల తలంబ్రాల సమర్పణ, విశేష నివేదన, మాల మార్పిడి, అక్షతారోహణ, హారతి, చతుర్వేద పారాయణం, యజమానికి వేద ఆశీర్వాదం, హారతి ఇచ్చారు. కల్యాణం అనంతరం స్వామివారు హనుమంత వాహనంపై విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. జూలై 31న ఉదయం యాగశాల పూజ, ఉదయం 6.30 గంటలకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం వైభవంగా జరుగనుంది. సాయంత్రం 6 గంటలకు ఊంజల్ సేవ, రాత్రి 8 గంటలకు గరుడ వాహనంపై శ్రీపట్టాభిరాముడు విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తారు. అనంతరం మహాపూర్ణాహుతి, కుంభోద్వాసన, కుంభప్రోక్షణం నిర్వహించనున్నారు. గృహస్తులు(ఇద్దరు) రూ.300/ చెల్లించి శ్రీరామ పట్టాభిషేకం ఆర్జి త సేవలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం బహుమానంగా అందజేస్తారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో వరలక్ష్మీ, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## మహిళా వ్యవస్థాపకుల కోసం అవగాహన

**కడప జూలై 30 ప్రభాతవార్త**

భారత ప్రభుత్వ MSME మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ SC/ST హబ్, హైదరాబాద్, కడపలోని కలెక్టరేట్ కార్యాలయంలో SC/STమహిళా వ్యవస్థాపకుల కోసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. SC/ST ప్రధాన కార్యాలయ అధిపతి సురేష్, SC/ST హబ్ యొక్క అన్ని పథకాలను మరియు SC/ST వ్యవస్థాపకుల ఇంటి వద్ద మంత్రిత్వ శాఖను అందుబాటులో ఉంచాలని కోరుకుంటున్నారు. అవగాహన సమావేశంలో తెలియజేసిన విధంగా అన్ని SC/ST యూనిట్లు అన్ని రీయింబర్స్‌మెంట్ పథకాలను నమోదు చేసుకుని పొందాలని ఆయన అభ్యర్థించారు. అదేవిధంగా, లీడ్ బ్యాంకర్, జోనల్ మేనేజర్, డీ:ది జనరల్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారి కూడా హాజరై విశ్వాసాన్ని కలిగించారు మరియు రుణాలు మరియు ప్రయోజనాలను పొందడానికి వ్యవస్థాపకులకు పూర్తి మద్దతును హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం ప్రశ్నోత్తరాలు / పరస్పర చర్చతో ముగిసింది, ఇక్కడ అన్ని అధికారులు అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చారు మరియు SC/ST MSMEలతో ఒకరితో ఒకరు సంభాషించారు. ఈ సంవత్సరం ట్రేడ్ అసోసియేషన్లు/ఎస్సీ కార్పొరేషన్లు/బ్యాంకర్లు/రాష్ట్రం ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థల సహకారంతో ఆంధ్రప్రదేశ్ తెలంగాణాలోని అన్ని జిల్లాల్లో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడానికి ఎస్.సురేష్ తన సంసిద్ధతను వ్యక్తం చేశారు. అవగాహన కార్యక్రమంలో 75 కంటే ఎక్కువ ఎస్సీ/ఎస్టీ ఎంఎస్ఎంఈలు పాల్గొన్నాయి.




## వ్యాపారస్తులపై చర్య తీసుకోవాలి



**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో, బొప్పాయి వ్యాపారస్తులు, సేట్లు సిండికేట్ అయ్యి బొప్పాయి పంట ధర తగ్గిస్తున్నారని, లక్షలు, కోట్లలో వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులు మధ్య దళారులు నియంత్రించడానికి లైసెన్సులు లేని వారిపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు పందికాళ్ళ మణిలు డిమాండ్ చేశారు. లైసెన్సు ఉన్న వ్యాపారస్తులు గిట్టుబాటు ధర లేకుండా, ధర తగ్గించి, రైతులను మోసం చేసే వారి లైసెన్సులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మధ్య దళారుల యొక్క, మోసాలకు, అడ్డూ అదుపు లేదన్నారు. సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద సోమవారం బొప్పాయి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, సబ్ కలెక్టర్ను కోరగా, న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన మరుసటి రోజే, దళారులు , సేట్లు సిండికేట్ అయ్యి మంగళవారం మరలా రెండు రూపాయలు తగ్గించారన్నారు. మామిడి రైతులు ఈసారి పలుపు, జూసుఫ్యాక్టరీలు సిండికేట్ వల్ల తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు రూపాయల సబ్సిడీ ఇంతవరకు రైతు అకౌంట్లో పడలేదన్నారు. రైతులను మోసం చేస్తున్న దళారుల పైన చర్యలు తీసుకోవాలని, లేకుంటే రైతులు రోడ్డు పైకి రావాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ఆర్యవైశ్య సంఘానికి అండ...దండ: కే.వి.సుబ్బారావు

**: అధ్యక్షునిగా కే.వి.సుబ్బారావు సేవలు మరువలేనివి : మరింత అభివృద్ధికై మరోమారు అవకాశం కల్పించండి**



**బద్వేలు అర్బన్, జూలై 30, ప్రభాతవార్త :**

సమాజంలో ఆర్థిక ప్రాధాన్యత ఎంత ఉన్నా అందుకు ప్రతినిధులైన ఆర్యవైశ్యులకు లభిస్తున్న గుర్తింపు మాత్రం నామమాత్రమే. శతాబ్దాల తరబడి వర్తక వాణిజ్యాన్ని శాసించిన ఆ జాతి ఇప్పుడు కేవలం నామమాత్రంగా ఉందనడంలో అతిశయోక్తి లేదు. అయితే రాష్ట్రవ్యాప్తంగా జరిగే వాసవిమాత ఉత్సవాలలో బద్వేలు ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో జరిగే అమ్మవారిశాల ఉత్సవాలు ప్రశంసనీయమైనవి. దేశంలోనే మైసూరు, ప్రొద్దుటూరు తర్వాత ఆ స్థాయిలో వాసవిమాత ఉత్సవాలు దసరా 9 రోజులు నిర్వహించడంలో ఆర్యవైశ్య వర్తక సంఘం కీలకపాత్ర వహిస్తోంది. సామాజికంగా , ఆర్థికంగా తమకంటూ ఒక గుర్తింపును సాధించుకున్న ఆర్యవైశ్య జాతికి ఐక్యతా వేదికగా ఉన్న అమ్మవారిశాల ఉత్సవాలే కాకుండా తమజాతికి సంబంధించి పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఎంతోమంది ఆర్యవైశ్య ప్రముఖులు స్థానికంగా చరిత్రలోసుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. ఈ కోవలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడిగా పనిచేసిన కేవి.సుబ్బారావు పట్టణ ఆర్యవైశ్య సంఘంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. అనైక్యంగా ఉన్న ఆర్యవైశ్యజాతిని అమ్మవారిశాల వేదికగా ఐక్యం చేయడంతో పాటు



తనకు లభించిన ఆర్యవైశ్యవర్తక సంఘం అధ్యక్ష పదవికి వన్నెతెచ్చిన వారిలో ముఖ్యుడని చెప్పవచ్చు. దాదాపుగా బద్వేలు నాలుగురోడ్లతో పాటు అమ్మవారిశాల, పోరుమామిళ్ల మెయిన్ రోడ్డులలో విస్తరించిన ఆర్యవైశ్య కుటుంబాలు ఒక్కసారిగా ఏకమవుతాయంటే అది దసరా నవరాత్రులని చెప్పుకుంటారు. స్థానిక, స్థానికేతరులు ఉత్సాహంగా పాల్గొనే ఈ



కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకునే అంశం కూడా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడిపై ఆధారపడి ఉంటుంది. ఆర్యవైశ్యశాతి ఐక్యతను, సమర్థతను చాటిచెప్పే ఈ ఉత్సవాలను గత కొద్ది సంవత్సరాలుగా కే.వి.సుబ్బారావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు. కేవలం అమ్మవారి దసరా ఉత్సవాలకు మాత్రమే పరిమితం కాకుండా కేవి.సుబ్బారావు తనకు లభించిన ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్ష పదవిని ఒక బాధ్యతగా భావించి బహుముఖ సేవలందించారు. వీటిలో ప్రధానమైనది మైదుకూరు రోడ్డులోని ఆర్యవైశ్య స్మశాన వాటిక నిర్మాణంలో తనవంతు పాత్రను పోషించడమేకాకుండా నామామత్రపు అద్దెతో అంగళ్లను ఏర్పాటు చేసి ఆర్థికంగా వెనుకబడిన ఆర్యవైశ్యులకు వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించడంలో కే.వి.సుబ్బారావు పాత్ర ప్రశంసనీయం. అంతేకాకుండా సదరు స్మశానం వద్ద గణపతి,తదితర మూర్తులతో దేవాలయాలను నిర్మించడం, వర్షాకాలంలో సైతం శవ దహనాలకు ఇబ్బంది లేకుండా స్మశాన వాటికను ఏర్పాట్లు చేయడం కేవి.సుబ్బారావు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా తన పదవి కాలంలో తీసుకున్న ప్రశంసనీయమైన అంశాలుగా చెప్పవచ్చు.6 సంవత్సరాలుగా కే.వి.సుబ్బారావు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల దాతల సహాయ సహకారాలతో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధిని చేపట్టడంలో పట్టణంలో పలువురు ఆయన సేవలను అభినందిస్తున్నారు.

### కే.వి.సుబ్బారావుతోనే అమ్మవారిశాల అభివృద్ధి :

బద్వేలు పట్టణంలో 2019వ సంవత్సరంలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షునిగా కే.వి.సుబ్బారావు, కొండపల్లి చిన్న సుబ్బారావు ఇరువురు జనరల్ బాడీ ఆమోదం మేరకు ఎన్నికలు నిర్వహించారు. అప్పట్లో ఎన్నికలు జరిగినప్పటికీ ఇరువురు పోటా పోటీగా ప్రచారం చేపట్టినప్పటికీ కొండపల్లి సుబ్బారావుమీద కే.వి.సుబ్బారావు 255 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అయితే అప్పటి ఎన్నికలలో కే.వి.సుబ్బారావు కమిటి సభ్యులు ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీల మేరకు గడిచిన 6 సంవత్సరాలలో ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చుకున్నారు. ముఖ్యంగా వాసవిమాతాకు



బంగారు ఆభరణాలు, బంగారు కిరీటం, బంగారు చిలుక, ముత్యాల చీర, అష్టదళ పాదపద్మములు, అమ్మవారికి పాశాంకురాలు, వెండివస్తువులతో పాటు దాతల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. అయితే పట్టణంలో చిరు వ్యాపారులు ఎక్కువ అద్దెచెల్లించుకుని వ్యాపారాలు చేసుకోవాలంటే ఇబ్బంది పడుతున్న సమయంలో నిరుపయోగంగా ఉన్న స్థలంలో సుమార 3 కోట్ల వ్యయంతో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి షాపింగ్ కాంప్లెక్స్‌ను ఆధునిక వసతులతో నిర్మాణం చేపట్టార. తద్వారా అనేక మంది పేద, మధ్య తరగతి వైశ్య వ్యాపారులకు అండగా నిలిచింది. గతంలో ఆర్యవైశ్యులు మరణించినపుడు కనీస దహన సంస్కారాలు అరకొర వసతులతో చేసుకునేవారని అక్కడ దాతల సహకారంతో సుమారు కోటి రూపాయల వ్యయంతో వసుతులు కల్పించడం జరిగిందన్నారు. అలాగే 14 లక్షల వ్యయంతో ఉచిత వైకుంఠ రథాన్ని ఏర్పాటు



చేయడం జరిగింది. స్మశానం ముందు భాగానా ఆర్చి, శ్రీ కార్యసిద్ధి వినాయక స్వామి ఆలయం, అనేక మంది నిరుపేదలకు తమ వ్యాపారాల కోసం వడ్డీలేని రుణాలు అందించారు. అలాగే కరోనా మహమ్మారి సమయంలో ఆర్యవైశ్యులకు అండగా నిలిచి వాసవి అంబులెన్స్ ద్వారా కోవిడ్ వచ్చిన వ్యక్తులకు బయట ప్రాంతాలకు తరలించడం, కోవిడ్ వ్యాక్సిన్, క్వారంటైన్‌లో ఉన్నవారికి మనోధైర్యం ఇస్తూ పలువురికి కే.వి.సుబ్బారావు అండగా నిలిచారు. అలాగే గత 3 సంవత్సరాలుగా ఆర్యవైశ్య కార్తీక వన భోజనాలు బద్వేలు పట్టణంలో నిర్వహించడం జరుగుతోంది. ఏదిఏమైనా బద్వేలు ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులుగా కే.వి.సుబ్బారావు, సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ మరియు పలువురు కమిటి సభ్యుల సహకారంతో ఆర్యవైశ్యుల సహాయ సహకారాలతో మునుపెన్నడూ లేని అభివృద్ధి చేపట్టడంపట్ల పలువురికి కే.వి.సుబ్బారావు కమిటి సభ్యులు ప్రత్యేక స్థానం



సంపాదించుకున్నారు. 2025వ సంవత్సరంలో కే.వి.సుబ్బారావు అధ్యక్షులుగా నామినేషన్ దాఖలు చేసి ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ఆగస్టు 3వ తేదిన జరిగే ఎన్నికలలో ఆర్యవైశ్యులందరూ బల్బు గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపిస్తే అందరి సహకారంతో ఆధునిక వసతులో కళ్యాణ మండపం, వడ్డీలేని రుణాలు, దసరా ఉత్సవాలలో వినూత్న రీతిలో బంగారు బిందెతో బిందెసేవ, ఆర్యవైశ్య హాస్పిటల్ నిర్మించి ఆర్యవైశ్యులకు సేవలందిస్తామని కే.వి.సుబ్బారావు ఓటర్లను అభ్యర్థించారు.

# చెత్త సేకరణ నిర్వహణను మెరుగుపరచండి

**ప్రొద్దుటూరు అర్బన్, జూలై 30 ప్రభాతవార్త :**

బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో చైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి ఆధ్వర్యంలో 15 అంశాల అజెండాతో కౌన్సిల్ సమావేశం మున్సిపల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండాలో 14 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించగా, 1 అంశం రద్దు చేశారు. అనంతరం కౌన్సిలర్ రాచమల్లు రమాదేవి మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు ఫాగింగ్, డోర్ టూ డోర్ చెత్త సేకరణ పై దృష్టి సారించాలని, గత ప్రభుత్వంలో వున్న చెత్త సేకరణ వాహనాలు తొలగించడం వలన ప్రజలు రోడ్లపై, కాల్వలో చెత్తను పడేస్తున్నారని, తమ వార్డులో పెద్ద కాల్వ వుండటం, అక్కడ అప్పుడప్పుడు పందులు పడి తొలగించే వారు లేక దుర్వాసన వెదజల్లుతుందని తెలిపారు. కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మిదేవి మాట్లాడుతూ తిరుపతి నగరంలో చెత్త సేకరణ వాహనాలు అందుబాటులో వున్నాయని, కేవలం ప్రొద్దుటూరు లోనే దుస్థితి వుందని వివరించారు. కాగా కమిషనర్ రవి చంద్రారెడ్డి స్పందిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వున్న శానిటైజేషన్ విధానమే ప్రొద్దుటూరు లోనే వుందని, ఇక్కడ కూడా చెత్త సేకరణ జరుగుతోందని వివరించారు. అక్కడక్కడా సిబ్బంది కొరతతో లోపాలున్నాయని తాను ఇటీవలే బదిలీపై వచ్చానని, సరి చేస్తానని స్పష్టం చేశారు. పలువురు కౌన్సిలర్లు కూడా మురుగునీటి కాల్వలు శుభ్రం చేసి దోమల నివారణకు చర్యలు చేపట్టాలి పారిశుధ్యం మెరుగుపరిచేందుకు మున్సిపల్ అధికారులు చొరవ చూపాలని, మురుగునీటి కాల్వలు శుభ్రం చేయడం, కాలువలో ఆయిల్ బాల్స్ వేయడం, దోమల నివారణ మందు పిచికారీ చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను వర్షాకాలంలో రోగాలు బారిన పడకుండా కాపాడాలని కోరారు. అధికారులు సానుకూలంగా స్పందించారు. లెస్ కు వేసిన టెండర్లను రీకాల్ చేయడం సరికాదని కౌన్సిలర్లు తెలపగా ఒక టెండర్ మాత్రమే వస్తే నిబంధనల ప్రకారం తప్పదని అధికారులు తెలిపారు. మున్సిపల్ అధికారులు, కౌన్సిల్ సభ్యుల సమన్వయం తోనే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమని, మిషన్, మ్యాన్ పవర్ పెంచాలని కౌన్సిలర్ నూకా నాగేంద్ర తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి మాట్లాడుతూ విజయకుమార్ సర్కిల్ లోని సిరిపురి కాంప్లెక్స్, కొర్రపాడు రోడ్డు పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం వలన మున్సిపాలిటీ కి ఆదాయం వస్తోందని, ఇదే తరహాలో కొర్రపాడు రోడ్డు పెట్రోల్ బంక్ ప్రక్కన గతంలో రాజన్న క్యాంటీన్ వున్న స్థలంలో కూడా కాంప్లెక్స్ నిర్మిస్తే మున్సిపాలిటీకి మరింత ఆదాయం వస్తుందని వివరించారు. అదేవిధంగా మున్సిపాలిటీ మేనేజర్, అసిస్టెంట్ కమిషనర్, ఆర్ఓ స్థానాలు భర్తీ చేయాలని తెలిపారు. అదేవిధంగా మరో వైస్ చైర్మన్ సి.ఎస్. ఖాజామోహిద్దీన్ మాట్లాడుతూ కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్ వద్ద వచ్చే ఆదాయం పూర్తిగా మున్సిపాలిటీ కి జమ కావడం లేదన్నారు. కమిషనర్ స్పందిస్తూ సక్రమంగానే జమవుతోందని తెలిపారు. కాగా ఈ కౌన్సిల్ సమావేశం జరుగుతున్న సమయంలో టిడిపి కౌన్సిలర్లు సభ నుంచి బయటికి వెళ్లగా చివరి వరకు కేవలం నలుగురైదుగురు టిడిపి కౌన్సిలర్లు మాత్రమే వున్నారు. వైసీపీ కౌన్సిలర్లు మాత్రమే హాజరైన వారంతా సభ పూర్తయ్యే వరకు నిబద్ధతతో వున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, కమిషనర్ రవి చంద్రారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

